ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శనివారం 31 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 135 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

బంధం తెగిందని నేరం అంటగట్టొద్దు!

విఫలమైన ప్రేమ సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

అంగీకారంతో జరిగిన శారీరక సంబంధం అత్యాచారం కాదు

సంబంధాల వైఫల్యానికి క్రిమినల్ కేసులా?

తప్పుడు ఆరోపణలతో నిజమైన బాధితులకు అన్యాయం

2





యూపీలో మరోసారి అధికారంలోకి వస్తాం

యూసీసీని అమలు చేస్తాం: అమిత్ షా

2

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో

తెలంగాణ రక్షణ సేన

హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆకాశ్‌ను ఖరారు చేసిన కవిత

హైదరాబాద్ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ ఆకాశ్ కొల్లూరు ఖరారు

వరంగల్, హైదరాబాద్ రెండు స్థానాల్లోనూ బీసీలకే అవకాశం

ఎన్నికల పరిశీలకుడిగా డాక్టర్ చిట్నేని రఘు నియామకం

2



రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత తమ పార్టీ అభ్యర్థులను ఖరారు చేశారు. హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పార్టీ అభ్యర్థిగా ప్రముఖ జర్నలిస్ట్ ఆకాశ్ కొల్లూరు పేరును ప్రకటించారు.

హైదరాబాద్, అక్టోబర్ 30 (సింగిడి)

హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం హైదరాబాద్ నగరంపై పడింది. మధ్యాహ్నం వరకు వాతావరణం సాధారణంగానే ఉన్నా, సాయంత్రం 5 గంటల నుంచి దట్టమైన మబ్బులు కమ్ముకొని, భారీవర్షం కురిసింది. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం హైదరాబాద్ నగరంపై పడింది. మధ్యాహ్నం వరకు మామూలుగానే ఉన్నా, సాయంత్రం 5 గంటల నుంచి దట్టమైన మబ్బులు కమ్ముకొని ఉరుములు, మెరుపులతో నగర మంతటా వర్షం కురిసింది. చాలారోజుల తరువాత కురిసిన ఈ వర్షం నగరవాసులను ఇబ్బందులు పెట్టింది. గాలివానకు విద్యుత్ నిలిచిపోవడంతో పాటు రహదారులపై నీరు చేరి వాహనదారులకు నరకం చూపించింది.

హైదరాబాద్, అక్టోబర్ 30 (సింగిడి)



2





ఖైరతాబాద్ బరిలో దానం నాగేందర్!

ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఆయనే: సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

చిన్న ఎన్నికైనా సీరియస్‌గానే తీసుకుంటానని వ్యాఖ్య

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడానికి అవకాశమివ్వం

2

కాంగ్రెస్‌కు సొంతగూటి పరీక్ష

కరువు వేళ నేతల తీరుపై అసంతృప్తి

- గ్రౌండ్‌లో కనిపించని నాయకత్వం
- హైదరాబాద్‌కే పరిమితమవుతున్న ఎమ్మెల్యేలు
- వ్యక్తిగత వ్యాఖ్యలతో ప్రత్యర్థులకు అస్త్రాలు
- ప్రభుత్వానికి ముందున్న అసలైన సవాలు



తెలంగాణలో కరువు పరిస్థితులు రైతులను ఆందోళనకు గురి చేస్తుంటే.. కాంగ్రెస్ నేతల తీరుపై పార్టీలోనే చర్చ మొదలైంది. ప్రజల మధ్య ఉండి సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి పర్యటనల కంటే ప్రెస్‌మీట్లు, రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి బయట ప్రతిపక్షాల సవాళ్లతో పాటు సొంత పార్టీ నేతల పనితీరు కూడా పరీక్షగా మారింది.

పాలిటికల్ డెస్క్ - సింగిడి

గ్రౌండ్‌లో నేతలేరీ

కరువు ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడుతున్న వేళ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు గ్రామాల్లో పర్యటించాల్సిన అవసరం ఉంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలి. కానీ కొందరు నేతలు నియోజకవర్గాలకు దూరంగా ఉంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో పర్యటించాలన్న అధిష్ఠానం సూచనలు ఎంతవరకు అమలవుతున్నాయన్నది ప్రశ్నగా మారింది.

ప్రజా సమస్యలు పక్కకు

కరువు, సాగునీరు, తాగునీరు, విద్యుత్ ఇబ్బందులతో ప్రజలు సతమతమవుతున్నారు. మరోవైపు నిత్యావసరాల ధరలు సామాన్యులపై భారం మోపుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రజలకు భరోసా కల్పించాల్సిన నేతలు రాజకీయ విమర్శలకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారన్న చర్చ సాగుతోంది. ప్రకటనలకంటే క్షేత్రస్థాయి చర్యలే ప్రజలకు అవసరం.

వ్యక్తిగత వ్యాఖ్యలతో ఇబ్బందులు

కొంతమంది నేతల వ్యక్తిగత వ్యాఖ్యలు, పరస్పర విమర్శలు పార్టీకి తలనొప్పిగా మారుతున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కామెంట్లు ప్రత్యర్థులకు రాజకీయ అస్త్రాలుగా మారుతున్నాయి. ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సమయంలో సొంత నేతల వ్యాఖ్యలే చర్చకు రావడం నాయకత్వానికి ఇబ్బందికరంగా మారుతోంది.

అసలైన పరీక్ష ముందే

ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం చెప్పడం మాత్రమే పాలన కాదు. రైతులకు సాయం, తాగునీటి సరఫరా, ధరల నియంత్రణ వంటి సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. నేతల మధ్య సమన్వయం పెంచి, ప్రజల్లో విశ్వాసం నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కు ఇప్పుడు కీలకంగా మారింది. సొంతగూటి విభేదాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టగలిగితేనే ప్రభుత్వానికి ఎదురవుతున్న సవాళ్లను అధిగమించే అవకాశం ఉంటుంది.

550 ఎకరాలను కొల్లగొట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం: సీఎం రేవంత్ రెడ్డి

మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు

భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు

భూముల విక్రయ నిధులతో అభివృద్ధి పనుల ప్రతిపాదన

మియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గతంలో జరిగిన భూ లావాదేవీలపై మాట్లాడారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు తెలిపారు. మియాపూర్ భూముల విలువ సుమారు రూ.50 వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. మియాపూర్ భూముల వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, ఆయన బంధువు దామోదర్‌రావు, గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌పై రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ భూ లావాదేవీల్లో లగ్జరీ కార్లు లంచంగా ఇచ్చారని, నగదు రూపంలో ముడుపులు అందాయని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచే ఈ వ్యవహారంపై పోరాడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మియాపూర్ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

హైదరాబాద్, (సింగిడి)



2

మియాపూర్ 550 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

అమ్ముకోబోతున్నది నేటి కాంగ్రెస్ ప్రభుత్వం..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

2

మూసీ ప్రక్షాళనకు మేము

వ్యతిరేకం కాదు

గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం: రాంచందర్ రావు

కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

విపక్షాల 'మాక్ పార్లమెంట్' ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ



2

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 30 (సింగిడి)



నిమ్స్‌లో అక్రమాలపై ఏసీబీ దర్యాప్తు

లక్ష్మీభాస్కర్ పాత్రపై ఆరా!

నిమ్స్ ఆస్పత్రి అక్రమాలపై ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది. నిన్న 15 గంటలపాటు ఏసీబీ, డ్రగ్ కంట్రోల్, ఫుడ్‌సేఫ్టీ అధికారుల సోదాలు నిర్వహించారు.

హైదరాబాద్ (సింగిడి)

2

దేశంలోనే తొలిసారి తెలంగాణ పల్లెలకు

బిగ్ మాస్టర్ ప్లాన్!

జీపీఎస్‌ఏపీ - 2026 మార్గదర్శకాలు జారీ

రాష్ట్రంలో ప్రతీ గ్రామానికి సంబంధించిన సమగ్ర డేటా

ఐదేళ్ల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ

గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక విడుదల



2

గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేసి రైజింగ్ తెలంగాణ 2047లో కీలక భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే మొదటిసారి ప్రతీ గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక – జీపీఎస్‌ఏపీ తయారు చేయాలని నిర్ణయించింది. గ్రామానికి సంబంధించిన సమగ్ర డేటా సేకరించి, ఐదేళ్ల అభివృద్ధికి స్పష్టమైన కార్యచరణ చేపట్టేలా గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూల్స్ విడుదల చేసింది. ప్రణాళిక తయారీలో పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు బాధ్యతలు కేటాయించిన ప్రభుత్వం, అధికారులు సమాచారం ఇవ్వకపోయినా, తప్పుడు వివరాలు ఇచ్చినా చర్యలు ఉంటాయని నిబంధనల్లో స్పష్టం చేసింది.

- హైదరాబాద్ (సింగిడి)

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం

విషాదాంతం

ఆరుగురి మృతి

ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్

బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం

మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు

2

ఏపీ మున్సిపల్ పోరు.. ప్రచారానికి తెర!

రేపే పోలింగ్.. 3న ఓట్ల లెక్కింపు

17 మున్సిపల్ చైర్మన్ పదవులు ఏకగ్రీవంగా

కూటమి ఖాతాలోకి

36,351 మంది పోలీసులతో భారీ బందోబస్తు

సమస్యాత్మక కేంద్రాలపై డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘా

ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్

2



కశ్మీర్‌లో టెర్రర్ ఫైనాన్సింగ్

నెట్‌వర్క్ గుట్టురట్టు

జైలులోని ఉగ్రవాదులతో లింక్- 10 మంది అరెస్టు

జమ్మూకశ్మీర్ పోలీసులు శుక్రవారం ఓ భారీ ఉగ్రవాద ఆర్థిక నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఉగ్ర కార్యకలాపాల కోసం నిధులు సేకరిస్తూ, వాటిని టెర్రరిస్టులకు చేరవేస్తున్న 10 మంది నిందితులను అరెస్టు చేశారు. షోపియాన్ పోలీస్ స్టేషన్‌లో దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

- న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (సింగిడి)

2

జనరల్ న్యూస్ సింగిడి



హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

భాగ్యనగరంలో సాధారణంగానే సాయంత్ర వేళ ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు వదిలే సమయం కావడంతో మామూలుగానే రోడ్లు కిక్కిరిసి ఉంటాయి. దానికి తోడు ఈదురుగాలులు, వర్షం తోడవటంతో వాహనదారుల కష్టాలు రెట్టింపయ్యాయి. ముందుగా కాప్రా పరిధిలో మొదలైన వర్షం క్షణాల్లోనే నగరమంతటా విస్తరించింది. భారీ గాలులు, ఉరుములు, మెరుపులతో చాలా ప్రాంతాల్లో నగర వాసులను భయాందోళనలకు గురి చేసింది. బహదూర్‌పురాలో అత్యధికంగా 6.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మాదాపూర్‌లో 5.7 సెం.మీ., షేక్‌పేట్‌లో 5.5 సెం.మీ, చార్మినార్‌లో 4.7 సెం.మీ, జూబ్లీహిల్స్ 4.4 సెం.మీ, అత్తాపూర్ 4.3 సెం.మీ, సిఫ్‌నగర్‌లో 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో ఒక్కసారిగా కురిసిన వర్షానికి జనాలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఐటీ హబ్ అయిన మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం వల్ల రహదారులపైకి నీరు చేరడంతో వాహనాలు చాలా నెమ్మదిగా కదులుతున్నాయి.
రహదారులపై నిలిచిన వాననీటితో ఆయా మార్గాల్లో ప్రయాణించే ఉద్యోగులు, మాదాపూర్ – హైటెక్ సిటీ – కేపీహెచ్‌బీ మార్గంలో మైండ్‌స్పేస్, ఐకియా పరిసర ప్రాంతాల్లో రద్దీ పెరిగి ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. మాదాపూర్ సిటీ వైస్స్ సమీపంలోని ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరింది. రోడ్డుపై నీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు, ముందుకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో
తెలంగాణ రక్షణ సేన

సుమారు 20 ఏళ్లుగా జాతీయ మీడియా రంగంలో పనిచేస్తున్న ఆకాశ్ కొల్లూరు... ఇండియాటుడే, రిపబ్లిక్ టీవీ, సీఎన్ఎన్ న్యూస్ 18, డైలీ హంట్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్‌తో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. విద్యావంతుడు, జాతీయ మీడియా అనుభవం ఉన్న బీసీ నేత కావడంతో పట్టభద్రుల మద్దతు తమకే లభిస్తుందని టీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే వరంగల్ – ఖమ్మం – నల్గొండ స్థానం నుంచి బీసీ వర్గానికి చెందిన నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను టీఆర్ఎస్ బరిలో దింపిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ బీసీలనే నిలబెట్టినట్లయింది. ఈ ఎన్నికల కోసం హైదరాబాద్ స్థానానికి అబ్జర్వర్‌గా డాక్టర్ చిట్నేని రఘును... రెండు నియోజకవర్గాల ఎన్నికల వ్యూహాలు, వార్ రూమ్ ఇన్‌చార్జ్‌గా న్యాయవాది రామ్ కల్యాణ్ చల్లాను నియమిస్తూ కవిత నిర్ణయం తీసుకున్నారు.

యూపీలో మరోసారి
అధికారంలోకి వస్తాం
యూసీసీని అమలు చేస్తాం: అమిత్ షా

న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (సింగిడి)

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.

మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!

ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. "యూపీలో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం (కదిలించలేనిది) లాంటిది. దీనిని ఎవరూ కదిలించలేరు. బీజేపీ మళ్లీ యూపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు" అని పేర్కొన్నారు. మరోవైపు సమాజ్‌వాదీ పార్టీ ఇకపై యూపీలో అధికారంలోకి రాదని అమిత్ షా అన్నారు. "అఖిలేశ్ బాబూ, గుర్తుంచుకోండి. వచ్చే 30 ఏళ్ల వరకు మీ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రజలు మీ మూడో తరానికి కూడా క్షమించరు" అని అన్నారు. ఈ సందర్భంగా 1990 అక్టోబర్ 30న అయోధ్యలో కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పులను అమిత్ షా ప్రస్తావించారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం పోరాడుతున్న కరసేవకులపై సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన గుర్తు చేశారు. "నేను (సమాజ్‌వాదీ పార్టీ) వారిని అడగాలని అనుకుంటున్నాను. ఏ ప్రాతిపదికన మీరు ప్రభుత్వం ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు? మీరు రామభక్తులపై కాల్పులకు ఆదేశించారు. కానీ మేము రామ మందిరాన్ని నిర్మించాం" అని పేర్కొన్నారు.

ఓటు చోరీపై ఏమన్నారంటే?

మరోవైపు విపక్షాలు చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై కూడా అమిత్ షా మండిపడ్డారు. వారిని మ్యాచ్ ఓడిపోయిన తర్వాత అంపైర్‌ను నిందించే జట్టుతో పోల్చారు. "మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, వాళ్లు అంపైర్‌ను నిందిస్తున్నారు. ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తున్నారు. పార్లమెంట్‌లో ఈ అంశంపై చర్చకు బీజేపీ సిద్ధంగా ఉంది. ఈ రోజే వచ్చి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోనివ్వండి. మేము ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగాఉన్నాం. పార్లమెంట్‌లో చర్చ జరగనివ్వండి" అని అన్నారు. కాగా, ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని అమిత్ షా ప్రారంభించారు. తమ పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేశ్ పాఠక్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మున్సిపల్ పోరు.. ప్రచారానికి తెర!

అమరావతి, అక్టోబర్ 30 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి శుక్రవారం సాయంత్రం 5 గంటలతో తెరపడింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచారం ముగిసింది. నవంబర్ 1న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి శుక్రవారం సాయంత్రంతో తెరపడింది. గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన మైకులు, ర్యాలీలు, బహిరంగ సభల సందడి సాయంత్రం 5 గంటలతో ముగిసింది. నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనుండగా, నిబంధనల ప్రకారం 48 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేశారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ముందే అధికార టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి భారీ విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 17 మున్సిపల్ చైర్మన్ పదవులను కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. వీటిలో టీడీపీ 15 స్థానాలు గెలుచుకోగా, జనసేన, బీజేపీ చెరొక స్థానంలో గెలుపొందాయి. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలో 6 పట్టణ స్థానిక సంస్థలు అధికార కూటమి ఖాతాలో చేరడం గమనార్హం. ఛైర్మన్ పదవులే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా 21 శాతానికి పైగా వార్డులు, 12 శాతానికి పైగా డివిజన్లు ఏకగ్రీవమయ్యాయి. 13 కార్పొరేషన్ల పరిధిలోని 922 డివిజన్లకు గాను 118 డివిజన్లలో పోటీ లేకుండానే కూటమి అభ్యర్థులు గెలుపొందారు.

బంధం బెడిసికొట్టిన తర్వాత అత్యాచారం కేసు పెట్టలేరు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (సింగిడి)

ప్రేమ లేదా పరస్పర అంగీకారంతో కూడిన సంబంధాలు విఫలమైన తర్వాత, గతంలో సమ్మతితోనే జరిగిన శారీరక సంబంధాన్ని ఆ తర్వాత అత్యాచారంగా పరిగణించలేమని సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సంబంధాలు బెడిసికొట్టిన తర్వాత వాటిని క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణి పెరుగుతోందని ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. నిజంగా అత్యాచారం, బలవంతం లేదా మోసంతో సమ్మతి పొందిన సందర్భాల్లోనే అత్యాచారం ఆరోపణను పరిశీలించాలని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేస్తూ కేరళకు చెందిన ఓ వ్యక్తిపై నమోదైన అత్యాచారం, మోసం అభియోగాల నుంచి సుప్రీం కోర్టు విముక్తి కల్పించింది.
సంబంధం విఫలమైతే అత్యాచారం కేసు పెట్టలేరు
జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. పరస్పర అంగీకారంతో కొనసాగిన సంబంధంలో శారీరక సాన్నిహిత్యం ఏర్పడిన తర్వాత, ఆ సంబంధం విఫలమైందనే కారణంతో దానిని అత్యాచారంగా చిత్రీకరించలేమని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి కేసుల్ని తాము



పదే పదే చూస్తున్నామని, విఫలమైన సంబంధాలు ఆ తర్వాత క్రిమినల్ కేసులుగా మారుతున్న ఈ ధోరణి సమాజంలో పెరిగిపోతోందని, ఇది ఆందోళనకరం అని వ్యాఖ్యానించింది. అత్యాచారం, మోసం అనే రెండు ఆరోపణల మధ్య తేడాను స్పష్టంగా గుర్తించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.
అత్యాచారం తీవ్రమైన నేరం అని, కానీ ఇలాంటి కేసుల వల్ల నిజంగా లైంగిక వేధింపులు, అత్యాచారానికి గురైన బాధితుల కేసుల తీవ్రత తగ్గిపోతోందని కోర్టు హెచ్చరించింది. గతంలో అంగీకారంతో జరిగిన సంబంధాన్ని, తర్వాత విడిపోయారనే కారణంతో నేరంగా మార్చడం సరికాదని స్పష్టం చేసింది.

పురుషుడికి సంబంధం నుంచి వైదొలిగే హక్కు లేదా?

విడిపోయిన తర్వాత ఒకరి కోపం కారణంగా మరొకరిని నేరస్థుడిగా చిత్రీకరించలేమని ధర్మాసనం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. అలాంటి విధానం నిందితుడి వ్యక్తిగత స్వేచ్ఛతో పాటు ప్రతిష్ఠకు కూడా భంగం కలిగిస్తుందని పేర్కొంది. సమ్మతితో కూడిన బంధంలో ఒకసారి భాగస్వామి అయినంత మాత్రాన, తర్వాతి కాలంలో అత్యాచారం ఆరోపణలు వస్తాయనే భయంతో ఆ పురుషుడు ఆ బంధానికే జీవితాంతం కట్టుబడి ఉండాలని భావించడం సమంజసం కాదని సుప్రీం కోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఇలాంటి పరిస్థితుల్లో ఆ బంధం నుంచి బయటకు వచ్చే హక్కు పురుషుడికి ఉండదా?' ఆ నిర్ణయాన్ని మోసంగా ఎలా పరిగణిస్తారు? కచ్చితంగా అది మోసం కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పరస్పర అంగీకారంతో కొనసాగిన ప్రతి సంబంధం విఫలమైనప్పుడు దానిని అత్యాచారం ఆరోపణగా మార్చితే, ఆ నేరం తీవ్రత తగ్గిపోతుందని కూడా పేర్కొంది.

కేసు వివరాలు ఇవి

ఈ కేసులో పిటిషనర్ కేరళంకు చెందిన వ్యక్తి. తనపై నమోదైన కేసు నుంచి విముక్తి కోరుతూ ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేరళం హైకోర్టు గతంలో ఆయన డిశ్చార్జ్ పిటిషన్‌ను, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. దీంతో ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసులో ఫిర్యాదుదారురాలు గతంలో ఒక వ్యక్తిని వివాహం చేసుకొని విడాకులు తీసుకున్నారు. అనంతరం పిటిషనర్‌తో పరిచయం ఏర్పడింది. అయితే తనకు అప్పటికే వివాహమైందనే విషయాన్ని పిటిషనర్ దాచిపెట్టి తనను మోసం చేసి పెళ్లి చేసుకున్నాడని ఆమె ఆరోపించారు. ఆపై తప్పుడు పద్ధతిలో లైంగిక సంబంధానికి తన సమ్మతిని పొందాడని బాధితురాలు ఆరోపించినట్లు ప్రాసిక్యూషన్ కోర్టుకు తెలిపింది. నిందితుడు తనపై అత్యాచారం, మోసం, నమ్మక ద్రోహానికి పాల్పడ్డాడని ఆమె ఆరోపించినట్లు తెలిపింది. కర్ణాటకలోని మైసూరులో తామిద్దరం వివాహం చేసుకున్నామని, ఆ తర్వాత 1996 నుంచి 2003 వరకు కలిసి కాపురం చేశామని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఖైరతాబాద్ బరిలో దానం నాగేందర్!

హైదరాబాద్, అక్టోబర్ 30 (సింగిడి)

ఖైరతాబాద్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరు పోటీ చేస్తారనే ఉత్కంఠకు సీఎం రేవంత్ రెడ్డి తెరదించారు. కాంగ్రెస్ నుంచి దానం నాగేందరే బరిలో ఉంటారని సీఎం తేల్చిచెప్పారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఏ ఎన్నికలైనా కీలకమే.. చిన్నదైనా పెద్దదైనా ఎన్నికలను సీరియస్‌గానే తీసుకుంటా. ఎన్నికలను క్యాజువల్‌గా తీసుకుంటే ఇంత దూరం వచ్చేవాడిని కాదు అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానిచ్చేది లేదు. రాష్ట్ర ఆవిర్భావంతో తెలంగాణను దోచేశారు. కేసీఆర్ ఎంతో మంది పిల్లల్ని చంపారు. ఆ పాపం కేసీఆర్‌ను వెంటాడుతుంది. కేసీఆర్ పాల్పడిన అరాచకానికి ప్రకృతి శిక్షిస్తుంది. ఆయన రెండోసారి ఓడిపోవడానికి ప్రకృతి తన పని తాను చేస్తుంది. కాళేశ్వరం విషయంలో మెదడు లేకుండా కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతున్నారు అని రేవంత్ మండిపడ్డారు. నాకు సమస్య అర్థమైతే.. కచ్చితంగా దాన్ని పరిష్కరిస్తాను తెలంగాణలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించాను. నాకు సమస్య అర్థమైతే.. కచ్చితంగా దాన్ని పరిష్కరిస్తాను. కాంగ్రెస్ పార్టీలోని అనుబంధ సంస్థల నాయకులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. నేను కేసీఆర్ కంటే శ్రీమంతున్నీ... చిన్ననాటి నుంచి ఆర్థికంగా బాగానే ఉన్నాం. నేను పైన్ పేపర్‌ను. ఎవరి క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేయలేదు అన్నారు. కోర్ ఇష్యూ ఉంటే అల్లరి చేసి బయటకు వెళ్తున్నారు... అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ రాకుండా తప్పించుకుంటుంది. కోర్ ఇష్యూ ఉంటే అల్లరి చేసి బయటకు వెళ్తున్నారు... చర్చకు రావడం లేదు. రాజకీయాలకు, అభివృద్ధికి నేను ఏనాడు లింకు పెట్టను.



మియాపూర్ 550 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

బీఆర్ఎస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడి కాపాడిన విలువైన ప్రభుత్వ భూమిని.. ఈ రోజు తాము అమ్ముకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ప్రకటించడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. మియాపూర్ 550 ఎకరాల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత, ముఖ్యమంత్రి మీడియా సమావేశం పెట్టి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని సుప్రీంకోర్టు రికార్డులే స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.
మియాపూర్ భూ వివాదం 2003లోనే ఎస్ఎల్పీగా సుప్రీంకోర్టుకు చేరింది. 2013లో అది సివిల్ అప్పీల్‌గా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఈ విలువైన భూమి ప్రభుత్వం చేజారిపోకూడదని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ నిశ్చయంతో వ్యవహరించారు. 2015లోనే దేశంలోనే అత్యుత్తమ న్యాయవాదుల్లో ఒకరైన సీనియర్ న్యాయవాది సీ.ఎస్. వైద్యనాథన్‌ను ప్రత్యేకంగా నియమించారు. ఈ వివరాలన్నీ సుప్రీంకోర్టు రికార్డుల్లో స్పష్టంగా నమోదై ఉన్నాయి. ప్రజలందరికీ అందుబాటులోనూ ఉన్నాయని పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది సీ.ఎస్. వైద్యనాథన్ 2015 ఏప్రిల్ 7 నుంచి తెలంగాణ ప్రభుత్వం తరపున మియాపూర్ భూముల రక్షణ కోసం సుప్రీంకోర్టులో వాదిస్తూ వచ్చారు. 2015 నుంచి 2023 వరకు దాదాపు 8 ఏళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ భూముల పరిరక్షణ కోసం అలుపెరగని న్యాయపోరాటం చేసింది. మియాపూర్ భూమికి సంబంధించిన ప్రతి పిటిషన్, ప్రతి అఫిడవిట్, సమగ్ర ఆధారాలను సుప్రీంకోర్టు ముందు ఉంచింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే.

550 ఎకరాలను కొల్లగొట్టేందుకు
బీఆర్ఎస్ ప్రయత్నం

ఐఎంజీ భూములు, కంచ గచ్చిబౌలి, మామిడిపల్లి, గుర్రంగూడ అటవీ భూములు, మంచిరేవులలోని 143 ఎకరాలు సహా పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కాపాడినట్లు సీఎం వివరించారు. ఈ వ్యవహారాల్లో కేటీఆర్, బీఆర్ఎస్ నేతల ప్రమేయం ఉందంటూ ఆరోపణలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భూముల అంశాలనూ ప్రస్తావించారు. పద్మాలయ స్టూడియోస్, లాంకో భూముల కేసులను అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పరిష్కరించలేదని కేసీఆర్, హరీశ్‌రావును ప్రశ్నించారు. హరీశ్‌రావు మామ హన్మంతరావుపై కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు చేశారు. ఇవన్నీ ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలే. ప్రభుత్వ భూములను విక్రయించి వచ్చిన నిధులను విద్య, సాగునీరు, వైద్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే ఆలోచనలో ఉన్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర మంత్రిమండలం ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. వనరుల సమీకరణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం భూముల విక్రయ ప్రతిపాదనలను పరిశీలించి, ఆ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తిస్తుందని తెలిపారు.

కశ్మీర్‌లో టెర్రర్ ఫైనాన్సింగ్
నెట్‌వర్క్ గుట్టురట్టు

"వివిధ ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌ల్లో జరిగిన అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలను గుర్తించాం. దీనితో ఆ ఉగ్రవాదుల ఫైనాన్సింగ్ నెట్‌వర్క్ గుట్టురట్టు అయ్యింది. ఉగ్రకార్యకలాపాల కోసం సేకరించిన డబ్బు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తుందోనే కోణంలో మేము దర్యాప్తు చేశాం. ఈ దర్యాప్తులో వేర్వేరు జైళ్లలో ఉన్న ఉగ్రవాదులతో, వారి అనుచరులతో ఈ నిందితులకు సంబంధాలు ఉన్నట్లు తేలింది. అరెస్టు అయిన వారిలో షోపియాన్‌కు చెందిన ఒవైస్ షఫీ నైకూ (సైద్‌పోరా బాలా), తజామూల్ అహ్మద్ షా (రావల్‌పోరా), మోయిజ్ ఇక్బాల్, ఇమ్రాద్ యూసుఫ్ గని (చిత్రగామ్ కలాన్), పుల్వామాకు చెందిన సాకిబ్ జహూల్ వాని, అమీరర్ అహ్మద్ గని, లియాఖత్ నజీర్ లోన్, ట్రెంచ్ నాదిగుండ్‌కు చెందిన ఫిరదౌస్ తోకర్, కథువా చెక్ హరియాకు చెందిన మహ్మద్ హనీఫ్, కాజు ఉన్నారు. వీరు సామాన్య ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, నిషేధిత ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా (LeT), దాని అనుబంధ సంస్థ "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" (టీఆర్ఎఫ్) కార్యకలాపాల కోసం అందిస్తున్నారు. ఇందుకోసం వారు రహస్యంగా ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌లను వాడుతున్నట్లు మా ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ నిధులను ఉగ్రవాదులకు అవసరమైన వసతులు కల్పించడానికి, ముఖ్యంగా నెట్‌వర్క్‌లో ఉన్నవారికి స్మార్ట్‌ఫోన్‌లు కొనుగోలు చేయడానికి ఉపయోగించినట్లు తేలింది. ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న ఇతరులను గుర్తించడానికి, మిగిలిన టెర్రర్ ఫైనాన్సింగ్ లింక్‌లను కనిపెట్టడానికి, ఈ నెట్వర్క్ ఎంత విస్తృతంగా వ్యాపించి ఉందో గుర్తించడానికి దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. విచారణ ముందుకు సాగే కొద్దీ మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది" అని పోలీసులు తెలిపారు.

16 ఏళ్లుగా పరారీలో ఉన్న పాక్ ఉగ్రవాది అరెస్ట్

ఇంతకు ముందు, ఈ ఆగస్టులో శ్రీనగర్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్రాష్ట్ర లష్కరే తోయిబా ఉగ్ర ముఠాను జమ్మూ కశ్మీర్ పోలీసులు ఛేదించారు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మోస్ట్ వాంటెడ్ పాకిస్తానీ ఉగ్రవాదులతో పాటు శ్రీనగర్‌కు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో 16 ఏళ్లుగా పరారీలో ఉన్న పాకిస్థానీకు చెందిన ఉగ్రవాది అబ్దుల్లా అలియాస్ అబు హురైరా కూడా ఉన్నాడని అధికారులు తెలిపారు. అతడు జమ్ముకశ్మీర్ వెలుపలకు లష్కరే తోయిబాను విస్తరించడానికి ప్రయత్నించాడని తెలిపారు. పాక్‌కు చెందిన మరో ఉగ్రవాది ఉస్మాన్ అలియాస్ కుబైబ్‌ను ఆగస్టు నెల 6న అదుపులోకి తీసుకున్నామని పోలీసులు చెప్పారు.
'ఎర్రకోట పేలుడు'కు కారణమైన వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ (వైద్యవృత్తిలో ఉన్న ఉగ్ర వాదులు తో అతడికి సంబంధముందని తెలిపారు. జమ్ముకశ్మీర్, రాజస్థాన్, హరియాణాలోని 19 ప్రాంతాల్లో సోదాలు జరిపి, ఆయుధాలు, నకిలీ గుర్తింపు పత్రాలను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వివరించారు.

ఉత్తరాఖండ్ హెలికాప్టర్
ప్రమాదం విషాదాంతం

న్యూఢిల్లీ,, అక్టోబర్ 30 (సింగిడి)

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.
అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ (ఢిల్లీ) కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

రెండు నిమిషాల్లోనే తెగిన సంబంధాలు

చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, "ట్రాన్స్ భారత్ ఏవియేషన్" సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.

సంస్థ సేవలు నిలిపివేత

ఈ దుర్ఘటన నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన అన్ని హెలికాప్టర్ల సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యూసీడీఏ ప్రకటించింది.

నిమ్స్‌లో అక్రమాలపై కొనసాగుతున్న ఏసీబీ దర్యాప్తు

కిందిస్థాయి ఉద్యోగుల నియామకంలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై ఏసీబీ ఆరా తీస్తోంది. నిమ్స్‌లో స్కిల్డ్, నాన్ స్కిల్డ్ కలిపి మొత్తం 540 మంది ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు ఏసీబీకి సమాచారమందింది.
ఒక్కొక్కరి నుంచి రూ.60 వేల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్‌పేషెంట్ల వద్ద వసూలు చేసుకునేందుకు సిబ్బందికి ఓకే చెప్పినట్లు సమాచారం. జీతంతో పాటు నెలకు రూ.30 వేలు సంపాదించుకోవచ్చని చెప్పినట్లు ఆరోపణలున్నాయి. సెక్యూరిటీ కాంట్రాక్ట్ టెండర్ వేయకుండా పాత సంస్థకే కట్టబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. నిమ్స్ అక్రమాల్లో లక్ష్మీభాస్కర్ కీలక పాత్

బడంగ్‌పేట్ సర్కిల్‌లో అభివృద్ధి కి రూ.44.90 కోట్లతో, 57 పనులకు ఆమోదం

రాజేంద్రనగర్, అక్టోబర్ 30 (సింగిడి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోనల్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో అభివృద్ధి పనులు,స్థానిక ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించే లక్ష్యంతో జీహెచ్ఎంసీ యంత్రాంగం భారీగా నిధులు మంజూరు చేసింది. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో మొత్తం ?44.90 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 57 అభివృద్ధి పనులకు అధికారికంగా ఆమోదం లభించింది. జీహెచ్ఎంసీలో విలీనమైన పూర్వపు కార్పొరేషన్ల పరిధిలోని కాలనీలకు రవాణా, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మరింత పటిష్టం చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా పూర్వపు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 కాలనీల్లో రూ.15 కోట్ల వ్యయంతో మొత్తం 30 అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పూర్వపు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30కాలనీల్లో రూ. 29.90కోట్ల భారీ నిధులతో 27 పనులను నిర్వర్తించనున్నారు.

మౌలిక వసతుల ధ్యేయంగా..

ఈ ప్రత్యేక నిధులతో ఆయా కాలనీల రూపురేఖలు మారనున్నాయి. ప్రధానంగా సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, వర్షపు నీరు నిలవకుండా స్ట్రామ్ వాటర్ కాలువల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ప్రజల ఆహ్లాదం కోసం కాలనీల్లో పార్కుల అభివృద్ధికి కూడా పెద్దపీట వేశారు. ఈ పనులన్నీ అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ,ఎటువంటిజాప్యం జరగకుండా సకాలంలో పూర్తి చేసేలా అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించనున్నారు. ఈ మౌలిక పనుల కల్పనతో బడంగ్‌పేట్ సర్కిల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరనుండగా, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యర్థాల నిర్వాహణ అంటే రీసైక్లింగ్ పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం కాపాడుట

- ఏరా ఐస్ సిటీస్ ఫోరం 2026 ఢిల్లీ సదస్సులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (సింగిడి): వ్యర్థాల నిర్వహణ అంటే కేవలం వ్యర్థాలను ఒక చోట నుంచి మరోచోటికి తరలించడం కాదని, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడం, రీసైక్లింగ్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం కాపాడడం ప్రధానమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన 2026 ఎరైజ్ సిటీస్ ఫోరం సదస్సులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ – గాగిల్లాపూర్ లోని పర్యావరణ ఆందోళనపై ప్రస్తావించారు.ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన 2026 ఎరైజ్ సిటీస్ ఫోరం సదస్సులో తెలంగాణ శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వ్యర్థాల నిర్వాహణ,ఉత్పత్తిని తగ్గించడం, రీసైక్లింగ్ వంటి అంశాలపై ప్రస్తావించారు.హైదరాబాద్ ఘన వ్యర్థాల నిర్వాహణ సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రత్యేకంగా జవహర్‌నగర్, దుండిగల్--గాగిల్లాపూర్‌లలో ఏర్పడుతున్న పర్యావరణ ఆందోళనలను పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణ కేవలం వ్యర్థాలను ఒక చోట నుంచి ఇంకొక చోటకు తరలించడం కాదని, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడం, రీసైక్లింగ్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాంకీకి సంబంధించిన వ్యర్థాల నిర్వాహణ కేంద్రాలపై వస్తున్న పర్యావరణ ఆందోళనలను ప్రస్తావిస్తూ, స్వతంత్ర పర్యావరణ తనిఖీలు, గాలి,నీటి నాణ్యతపై శాస్త్రీయ పరీక్షలు, లీచేట్ సమర్థవంతంగా నిర్వహణ, వ్యర్థాల అవశేషాల సురక్షిత పారవేత తప్పనిసరిగా జరగాలన్నారు. పర్యావరణహితమైన వంటి వాటి వైపుగా కాకుండా ఉల్లంఘనలు జరిగినట్లయితే ఉల్లంఘనలు నిర్ధారితమైన చోట, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు కాలపరిమితితో కూడిన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లో ఎదురవుతున్న సమస్యల నుంచి ఇతర నగరాలు పాఠాలు నేర్చుకునేలా, "భారత్ టు అంతాల్యాసి ఓపి 31 (జ్యూ31)కార్యక్రమంలో ఢిల్లీ డిక్లరేషన్‌లో ఆచరణాత్మక సూచనలు చేర్చాలని కోరారు. ప్రజాప్రతినిధులు, జాతీయ మరియు అంతర్జాతీయ వేదికల్లో పాల్గొని తమ ప్రాంత ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించడం ఎంతో ముఖ్యమన్నారు. నగరాల వ్యర్థాలను ఒక చోటు నుంచి ఇంకొక చోటికి తరలించడం మాత్రమే కాకుండా, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి, వనరులను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని, పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఢిల్లీ డిక్లరేషన్ ద్వారా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని, పారదర్శక పాలన, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ కోసం స్పష్టమైన కార్యాచరణ తీసుకురావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వికలత్వ నిర్ధారణ కేంద్రం

క్యాన్సర్ వార్డును సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): జిల్లాకేంద్రం వికారాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వికలత్వ నిర్ధారణ కేంద్రం మరియు క్యాన్సర్ వార్డును జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ గురువారం సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వికలత్వ నిర్ధారణ కేంద్రంలో దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, నిర్ధారణ ప్రక్రియ, వారికి అందిస్తున్న సేవల గురించి సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం క్యాన్సర్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, వార్డులో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శుభోత్ , ఈఈ పి ఆర్ ఉమేష్ , వైద్యులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్... తరలింపు హామీ పై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- డంపింగ్ యార్డ్ విషయంపై బిజెపి వైఖరిని స్పష్టం చేయాలి
- రాజకీయ లబ్ధి కోసమే ఈటల రాజేందర్ పాదయాత్ర
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



జవహర్‌నగర్, అక్టోబర్ 30 (సింగిడి): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో నెలకొని ఉన్న డంపింగ్ యార్డ్ తరలింపు హామీపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని డంపింగ్ యార్డ్ విషయంలో బిజెపి వైఖరిని స్పష్టం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం దమ్మాయిగూడ లోని తిరుమల గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన ఈటల రాజేందర్ జవహర్ నగర్ ప్రజలకు డంపింగ్ యార్డ్ కాలుష్యం నుంచి విముక్తి కల్పించాల్సింది పోయి రాజకీయ ప్రయోజనాల కోసమే పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన సమయంలో డంపింగ్ యార్డ్ తరలింపు పై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. జవహర్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నా ప్రజల సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటివరకు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు సహకారం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీగా ఈటల రాజేందర్ పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. జవహర్ నగర్ ప్రజల ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహిస్తూ డంపింగ్ యార్డ్ తరలింపుపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ డివిజన్ల అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, దమ్మాయిగూడ కాంగ్రెస్ శ్రేణులు, జవహర్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, బూడిద వెంకటేష్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్, సత్యం, బల్లి శ్రీనివాస్ గుప్తా, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు కుతాడి సాయి, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు దమ్మాయిగూడ జేఏసీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (సింగిడి): నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని ఎల్ నినో విపత్కర పరిస్థితి నుండి సురక్షితంగా బయటపడదామంటూ సూరారం ఎక్స్ రోడ్డు వరకు సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నార్త్ సిటీ హై స్కూల్ విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటిని కాపాడాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంకుడు గుంత ఉంటేనే బోరు వేయడానికి అనుమతి ఇవ్వాలని అధికారులను కోరారు.బోరు నుండి వచ్చే నీరు వృధాగా బయటకు పోకుండా భూమిలో ఇంకిపోయే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా ఉంటుందని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ స్లోగన్లు చెప్పుతూ ర్యాలీ నిర్వహించారు.నీటిని వృధా చేయరాదు అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బంధువులు మన ఇండ్లకు వచ్చినప్పుడు వారికి వడ్డించే భోజనాలను పేపర్ ప్లేట్లలో కాకుండా మోదుగ ఆకులతో తయారుచేసిన విస్తరాకులలో కానీ ప్రకృతి సిద్ధమైన అరటి ఆకులలో కానీ వడ్డించి వారి ఆరోగ్యాలను కాపాడాలని సూచించారు. స్నానాలు చేసే సమయంలో మగ్గులతో ఒంటిపైనీరు పోసుకుంటేసగంనీరు వృధాగాపోతుందని చిన్నచిన్న డబ్బాలు తీసుకొని స్నానం చేస్తే సగం పగటి నీటితోనే స్నానం శుభ్రంగా చేసుకోవచ్చని అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతలు ఉంటేనే నూతనంగా నిర్మించే బహుళ అంతస్తుల భవనాలకు, బ్యాంకులు రుణాలు ఇవ్వాలని, ప్లాట్లు ఇల్లు రిజిస్ట్రేషన్ చేయాలని, విద్యార్థులు ర్యాలీలో నినదించారు. ఈ కార్యక్రమంలో సిఎంసి అధికారిని, పాఠశాల డ్రైవర్స్, తదితరులు పాల్గొన్నారు.

గంధామల అజయ్ 60 రోజులుగా అదృశ్యం..

ఎంపీ ఈటల రాజేందర్‌కు కుటుంబ సభ్యుల వేడుకోలు



కీసర అక్టోబర్ 30 (సింగిడి): కీసర గ్రామానికి చెందిన గంధామల అజయ్ అదృశ్యమై 60 రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ సమాచారం లభించకపోవడంతో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, అజయ్ తల్లిదండ్రులు, చెల్లెలు, నానమ్మను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వద్దకు తీసుకెళ్లారు. కుటుంబ సభ్యుల ఆవేదనను విన్న ఎంపీ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి అజయ్ ఆచూకీ కోసం దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. అజయ్ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ కి అజయ్ తండ్రి శంకర్, తుడుం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యాన పంటల సంరక్షణపై రైతులకు అవగాహన

- నీటి పొదుపు, డ్రిప్ ఇరిగేషన్‌తో పంటలకు సమర్థవంతంగా నీటి సరఫరా
- మల్చింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఎకరానికి రూ.8,000 సబ్సిడీ
- జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు



సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 30 (సింగిడి): తక్కువ వర్షపాతం నమోదవుతున్న ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఉద్యాన పంటలను సంరక్షించుకోవడం, నీరు మరియు ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కోహిర్ మండలం వెంకటాపూర్ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్, ఆలు పంటలు సాగు చేస్తున్న రైతులకు పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ, పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకొని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. పంటల సాగులో మల్చింగ్ విధానాన్ని అవలంబించడం ద్వారా నేలలో తేమను కాపాడుకోవడంతో పాటు పంటల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు కల్పించవచ్చని వివరించారు. మల్చింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు అర్హులైన రైతులకు ఎకరానికి రూ.8,000 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా కూరగాయల నారును సబ్సిడీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు వైద్యనాథ్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీటి యాజమాన్యంతో పాటు ఎరువుల యాజమాన్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారులు సూచించే పంటల వారీ సలహాలను పాటిస్తూ, పంట అవసరాలకు అనుగుణంగా నీరు, ఎరువులను వినియోగించుకోవాలని, తక్కువ వర్షపాతం కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారులు పండరి, కోహిర్ ఉద్యాన శాఖ అధికారి సునీత, వ్యవసాయ అధికారి నవీన్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, జహీరాబాద్ ఉద్యాన విస్తరణ అధికారులు విట్టల్, రవీందర్, శైలజ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రకు మూడవ రోజు సంఘీభావం తెలిపిన మాజీ కార్పొరేటర్ క్యాంనం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, అక్టోబర్ 30 (సింగిడి): జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో గత మూడు రోజులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన మహాపాదయాత్రలో మూడవ రోజు వినాయక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్ తరలింపు కోసం చేపట్టిన ఈ పాదయాత్రకు ఆమె తన మద్దతును కొనసాగిస్తూ సంఘీభావం తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపాలనే డిమాండ్‌తో సాగుతున్న ఈ యాత్రలో క్యానం రాజలక్ష్మి పాల్గొనడం ప్రాధాన్యతను చాటుతూ వరుసగా మూడు రోజుల పాటు పాదయాత్రలో పాల్గొంటూ సమస్య పరిష్కారానికి తన మద్దతును తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

రాజ్యాధికారంతోనే బహుజనుల జీవితాల్లో వెలుగు బీఎస్పీ



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): దశాబ్దాలుగా సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం పోరాడుతున్న బహుజనుల జీవితాల్లో నిజమైన మార్పు రావాలంటే కేవలం రాజకీయ అధికారం ద్వారానే సాధ్యమని బహుజన్ సమాజ్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని తాండూరు పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కృష్ణయ్య గౌడ్ అధ్యక్షతన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు, కొడంగల్ అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆకాలమృతి చెందడంతో ఆయనకు సంతాపంగా సమావేశం మౌనం పాటించింది. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైనా నాయకులు సయ్యద్ అమీర్, కట్టెల మల్లేశం మాట్లాడుతూ రాజకీయ అధికారంతోనే అనాదిగా దుర్భరమైన జీవితాలను వెల్లదీస్తున్న బహుజనుల సమస్త సమస్యల పరిష్కారానికి ఒకే ఒక్క మాస్టర్ కీ అంబేద్కర్ ఆశయాలను అమలు చేయడమేనని అన్నారు. ఈ లక్ష్యసాధన కోసం బీఎస్పీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. బహుజనులు కేవలం ఓటు బ్యాంకుగానే మిగిలిపోకుండా, పాలకుల స్థానంలో కూర్చున్నప్పుడే వారి సంక్షేమం, ప్రగతి పరిపూర్ణమవుతాయని అన్నారు. రాజకీయ అధికారం లభించినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు సమాజంలో వివక్షతకు గురవుతున్న వర్గాలకు సామాజిక హోదా, ఆత్మగౌరవం లభిస్తాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల భర్తీతో పాటు, బహుజన యువతకు స్వయం ఉపాధి పథకాలు, పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలు, భూమి లేని నిరుపేద బహుజనులకు సాగుభూమి, నివాస స్థలాల పంపిణీ చేయాలని, ఇది బహుజనుల కుటుంబాలలో స్థిరమైన ఆర్థిక భద్రతను తెస్తుందని అభిప్రాయపడ్డారు. అణచివేతకు గురవుతున్న వర్గాల రక్షణ కోసం ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేసి, అట్రాసిటీల నివారణ, మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, శాంతిభద్రతలను పటిష్టం చేయాలన్నారు. కేవలం సంక్షేమ పథకాలు, తాత్కాలిక హామీల వల్ల బహుజనుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావని, స్వయంపాలన, చట్టసభల్లో సరైన భాగస్వామ్యం లభించినప్పుడే విధాన నిర్ణయాలలో బహుజనుల స్వరానికిప్రాతినిధ్యం దక్కుతుందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అధికారంలో ఉన్న సమయంలో అమలు చేసిన అనేక విప్లవాత్మక సంక్షేమ, సామాజిక కార్యక్రమాలే దీనికి నిదర్శనమన్నారు. ఈ నేపథ్యంలో బహుజన వర్గాలు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి, స్వయంపాలన దిశగా అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు.

నియోజకవర్గ కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ తాండూర్ నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఇంచార్జీలుగా నవీన్ యాదవ్, కృష్ణయ్య గౌడ్, అధ్యక్షులుగా మ్యాతరి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా టిప్పర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర అనిల్, కార్యవర్గ సభ్యులుగా అడికె మల్లేష్, బహుజన వాలంటీర్ ఫోర్స్ కన్వీనర్ గా ఎం. శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వికలత్వ నిర్ధారణ కేంద్రం

క్యాన్సర్ వార్డును సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): జిల్లాకేంద్రం వికారాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వికలత్వ నిర్ధారణ కేంద్రం మరియు క్యాన్సర్ వార్డును జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ గురువారం సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వికలత్వ నిర్ధారణ కేంద్రంలో దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, నిర్ధారణ ప్రక్రియ, వారికి అందిస్తున్న సేవల గురించి సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం క్యాన్సర్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, వార్డులో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శుభోత్ , ఈఈ పి ఆర్ ఉమేష్ , వైద్యులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, అక్టోబర్ 30 (సింగిడి): ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కాప్రా సర్కిల్ వాసవి శివనగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో రూ. 3 కోట్ల 13 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించి, జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన రహదారులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సర్వతో ముఖాభివృద్ధికై రాజీలేని కృషిని కొనసాగిస్తాం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, అక్టోబర్ 30 (సింగిడి): కాప్రా సర్కిల్ పరిధిలోని కాలనీ లలో పాత భూగర్భ మురుగు నీటి పైప్ లైన్ల స్థానంలో కొత్తగా భూగర్భ మురుగునీటి కాలువల తో పాటుగా సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సర్కిల్ పరిధిలోని కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల విషయమై గురువారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. శివ సాయి నగర్ లో మురుగునీటి, మంచినీటి పైప్లైన్ల నిర్మాణం సంబంధించి మెజర్మెంట్లు సిద్ధం చేయాలని జలమండలి ఉన్నతాధికారులకు సూచించారు. ఈ కార్

ఎడిటోరియల్

Editorial

ఎం. ఎల్. వసంతకుమారి
కర్ణాటక సంగీత ఆకాశంలో ఒక ధ్రువతార

అక్టోబర్ 31... ఎం. ఎల్. వసంతకుమారి వర్ధంతి

కర్ణాటక సంగీత వినీలాకాశంలో విశిష్టమైన స్థానం సంపాదించిన గాయని ఎం. ఎల్. వసంత కుమారి (మామిడిపల్లి లలిత వసంత కుమారి) సంగీత ప్రియుల హృదయాలలో చెరగని ముద్ర వేసిన వ్యక్తిత్వం. ఆమె గాత్రంలో ఉన్న మాధుర్యం, శైలిలోని ఒరవడి, సంగీతానికి చేసిన సేవలు ఆమెను ఒక ధ్రువతారగా నిలిపాయి. ఒక గాయని, గురువు, నూతనత్వానికి ప్రతీకగా ఆమె సంగీత ప్రపంచానికి విలక్షణమైన దిశను చూపించారు.

1928, జూలై 3న తమిళనాడు లోని మిట్టపల్లెలో జన్మించిన వసంత కుమారి చిన్ననాటి నుంచే సంగీతం పట్ల ఆకర్షితురాలయ్యారు. సంగీత విద్వాంసులు తల్లిదండ్రుల ప్రేరణతో తొలి పాఠాలు తల్లి వద్ద నేర్చుకున్నారు. అనంతరం ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు జి. ఎన్. బాల సుబ్రమణియం శిష్యురాలిగా శిక్షణ పొంది, తన గాత్ర ప్రతిభకు పదును పెట్టారు. గురువు చూపిన మార్గం ఆమెలోని సృజనాత్మకతను బలోపేతం చేసింది.

వసంత కుమారి గాత్రంలో నిగ్గు తేలిన నిర్మలత, శ్రుతి శుద్ధత, స్వర నైపుణ్యం ఉండేవి. ఆమె ఆలాపన వినిపించిన ప్రతిసారి శ్రోతలను మంత్ర ముగ్ధులను చేసేది. సంక్లిష్ట రాగాలను ఆత్మవిశ్వాసంతో గానం చేసి, వాటిని సులభంగా శ్రోతల చెవుల్లో హాయిగా వెల్లువెత్తేవారు. ఆమె గానంలో 'నాద మాధుర్యం', 'లయ పట్టు', 'భావ భావుకత' లాంటి లక్షణాలు ఎంతో స్పష్టంగా కనిపించేవి.

సంగీత పరిధిని విస్తరించడంలో వసంత కుమారి క్రియాశీలంగా వ్యవహరించారు. "శిఖర ప్రసాదం", "కైలాస ప్రియ" వంటి కొత్త రాగాలను స్వయంగా సృష్టించారు. 'తనివర్ణం' అనే కొత్త సంగీత రూపకాన్ని ప్రవేశ పెట్టారు. సంప్రదాయ సంగీతాన్ని ఆధునిక శైలిలో సమన్వయం చేయడం ద్వారా సంగీతాభిమానులకు కొత్త అనుభూతిని అందించారు.

ఆమె కచేరీలు సంగీత భక్తులకు విందుగా ఉండేవి. త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామ శాస్త్రి వంటి త్రిమూర్తుల కృతులనూ, భద్రాచల రామదాసు, అన్నమాచార్య కీర్తనలనూ ఆమె విభిన్న రీతిలో ఆలపించేవారు. ఆమె గానం కళా రసికుల హృదయాలను తాకేదే కాదు -- ఆధ్యాత్మికంగా పులకింపునిస్తూ మానసిక ప్రశాంతతను కలిగించేది.

1940ల నుండి ఆమె ఆకాశ వాణిలో శ్రవ్య సంగీత ప్రదర్శనలు ప్రారంభించి, సంగీతాన్ని సామూహిక శ్రోతలకు పరిచయం చేశారు. రేడియో ద్వారా ఆమె గాత్రం దేశవ్యాప్తంగా సంగీత అభిమానులను ఆకట్టుకుంది. తమిళ, తెలుగు, కన్నడ భాషల చిత్ర సంగీతంలో కూడా కొన్ని మధుర గీతాల ద్వారా తన ప్రతిభను చాటారు.

గురువుగా ఆమె పాత్ర మరింత గౌరవనీయమైనది. శిష్యులను కళా సాంప్రదాయాలను కాక, స్వతంత్ర శైలిని అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించడం ఆమె బోధన విధానానికి ప్రత్యేకత. ఆమె శిష్యులలో సుధా రఘు నాథన్, కన్యా కుమారి, మీరా శివరామ కృష్ణన్ వంటి ప్రఖ్యాతులు ఉన్నారు. శిష్యులకు 'శిల్పిత్వం' నేర్పిన ఆమె, వారిలోని అసలైన కళాకారుని వెలికితీసే దృక్పథంతో ఉండేవారు.

ఆమెకు లభించిన పురస్కారాలు ఆమె శ్రేష్ఠతను ప్రతిబింబించేవి. భారత ప్రభుత్వం 1976లో పద్మభూషణ్ పురస్కారాన్ని, మద్రాసు మ్యూజిక్ అకాడమీ 1977లో సంగీత కళానిధి బిరుదును, కేంద్ర సంగీత నాటక అకాడమీ 1970లో అవార్డును అందించాయి. తమిళనాడు ప్రభుత్వం "కళైమామణి" బిరుదుతో గౌరవించింది.

1990 అక్టోబర్ 31న వసంత కుమారి కన్ను మూశారు. కానీ ఆమె గొంతు, గానం, గాన శైలి సంగీత ప్రపంచంలో చెరగని చిహ్నంగా మిగిలి పోయాయి. ఆమె సంగీత జీవితం అనేక తరాల యువ కళాకారులకు మార్గదర్శకంగా నిలిచింది. వసంత కుమారి జీవితమే సంగీతానికి అంకితంగా మిగిలిన మాధుర్య గాథ. ఆమె పాటలు, శిష్యులు, సృష్టించిన శైలులు -- ఇవన్నీ కలిసి ఆమెను కర్ణాటక సంగీత గగనతలంలో శాశ్వతంగా ప్రకాశించే ధ్రువతారగా నిలిపాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టు, కాలమిస్టు...



పుంభావ సరస్వతి వానమామలై

అక్టోబర్ 31... వానమామలై వరదాచార్యులు వర్ధంతి

తెలుగుదేశం ఆధునికపు కవితా పోకడలకు అలవాటు పడిన కాలమది. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, వచనకవిత్వం లాంటి ఎన్నో నూతన సాహిత్య ప్రయోగాలాతో వర్ధిల్లుతున్న కాలంలో, ప్రాచీన కవితారీతులతో ప్రజలను మెప్పించిన కవి వానమామలై. అమూల్య సాహిత్య సంపదను తెలుగువారి కందించిన అద్వితీయ కవితా విశారదుడు, వాగీశ్వరీ మంత్ర సిద్ధిని పొందిన మహనీయుడు పుంభావ సరస్వతి వానమామలై వరదాచార్య. ఒక మహాకవి పోతన చరిత్రను మరోకవి గ్రంధస్థం చేయడం విశేషమే మరి.

వానమామలై (1914-1984), 1914 ఆగస్టు 16న వరంగల్ జిల్లా మడికొండ గ్రామంలో వైఖానస బ్రాహ్మణుల పండిత కుటుంబంలో జన్మించారు. రైతు కుటుంబములో జన్మించిన వరదాచార్యులు ఏడవ తరగతి వరకు మాత్రమే చదివి ఎల్... సంస్కృతాంధ్ర సాహిత్యం, తార్కికం, వేదాంతం, వ్యాకరణాలను అభ్యసించారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ, ద్రవిడం, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో పట్టు సాధించారు. హరికథాగానంలో ప్రావీణ్యతను సంతరించు కున్నారు. ఈయన అన్నలైన



వానమామలై వేంకటాచార్యులు, వానమామలై లక్ష్మణాచార్యులు, వానమామలై జగన్నాథా చార్యులు కూడా సాహిత్యకారులే. కాళోజీ, పల్లా దుర్గయ్య, ఆచార్య బిరుదురాజు రామరాజువంటి సాహితీ దిగ్గజాలు మడికొండకే చెందిన వారేకాక, ఆయన ఆత్మీయులు కూడా.

ఆయన సహజ పాండిత్యాన్ని గుర్తించిన అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నిజామాబాద్ జిల్లా దోమకొండ జనతా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకుడిగా నియమించారు. తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తునుండి విశారద పట్టా పుచ్చుకున్నారు. విశారద పూర్తయ్యాక చెన్నూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి 13 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి 1972లో పదవీ విరమణ చేశారు. చెన్నూరులో వేదపాఠశాల నెలకొల్పారు. 1972లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు శాసనమండలికి నామినేట్ చేయగా 1978 వరకు శాసనమండలి సభ్యుడిగా కొనసాగారు.

1968లో పోతన చరిత్రము గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు, 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ విశిష్ట సభ్యత్వము, 1973లో కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి వారిచే గండపెండేరం, స్వర్ణ కంకణం, రాత్నాభిషేకం, 1976లో సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయం, వారణాసి వారిచే డి.లిట్ వాచస్పతి గౌరవ పట్టా పొందారు.

అభినవ కాళిదాసు, మహాకవి శిరోమణి, ఆంధ్ర కవిత ఉత్ప్రేక్ష చక్రవర్తి, అభినవ పోతన, ఆంధ్ర కవివతంస, మధురకవి, కవి కోకిల, కవిశిరో వతంస తదితర బిరుదాంచితులైనారు.

తెలంగాణ ప్రజలను జాగృతం చేసేందుకు హైదరాబాద్ రాజ్యంలో (తెలంగాణ) నిజాం నియంతృత్వ పాలనను వర్ణిస్తూ అనేక పాటలు, పద్యాలు రాశారు. పౌరాణికుడిగా ప్రదర్శనలు ఇచ్చారు. హరికథలు, పురాణాలు చెప్పారు.

"పోతన చరిత్రము" వ్రాసి "అభినవ పోతన"గా వాసికెక్కిన వానమామలై తెలంగాణా కవులలో అగ్రగణ్యుడు, అపూర్వ సాహితీ దురంధరుడు.... దాశరథి కృష్ణమాచార్యులకు అతి సన్నిహితులు, ఆచార్య సి. నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడు,
ఎన్నో గేయకృతులు, వ్యాసాలు, నాటకాలు, బుఱ్ఱకథలు ఎన్ని వ్రాసినా.. తెలుగు సాహిత్యంలో ఆయనకు సుస్థిర స్థానాన్ని సముపార్జించి పెట్టింది "పోతన చరిత్రము".
మహాభాగవత కర్త మహాకవి బమ్మెర పోతన్న జీవిత విశేషాలను అద్వితీయ ప్రబంధంగా అందించిన ఘనత మన వరదన్నదే.
అలా తెలుగు రచయితల సంఘం ఆయనకు "అభినవ పోతన" బిరుదునిచ్చి సత్కరించింది.

ఆయన వరదన్న పుట్టి పెరిగింది మడికొండలోనే అయినా స్థిరపడింది తాత ముత్తాతల ఊరైన చెన్నూరు లోనే.

'వరదన్నకు చిన్ననాటనే బాల్యగురువైన కాళోజీ రంగారావు శ్రీరామ తారక మంత్రోపదేశం గావించారు. మంథెనవాసి మేనమామ తిరువరంగం గోపాలాచార్యులు వాగీశ్వరి మంత్రోపదేశం చేయగా, ఖాజీపేట సమీపంలోగల మెట్టుగుట్టపై ఎనభైరోజులు కఠోరదీక్షతో ఉపాసించి వాణీ కటాక్ష వరసిద్ధిని పొందినట్లు చెపుతారు.

ఇతని శతజయంతి ఉత్సవాలు 18-8-2011 నుండి 18-8-2012 వరకు జరిగాయి. ఈ సందర్భంగా అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ లోని జగన్నాథ ఆలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు.

క్షయవ్యాధి పీడితుడై, ఊపిరి తిత్తులకు పది సార్లు శస్త్రచికిత్సతో ఒక ఊపిరితిత్తి తోనే కడదాకా జీవించి, 1984, అక్టోబరు 31నఈ లోకాన్ని వీడి వెళ్ళారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

చట్టం ముందు అందరూ సమానమేనా?

నిబంధనల పాలన సూచీలో భారత్ 88వ స్థానం.. రాజ్యాంగ విలువలకు పరీక్ష!



ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు నిర్వహించడం మాత్రమే కాదు.. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం రాజ్యాంగానికి లోబడి పాలించడం, అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవడం, చట్టం ముందు అందరినీ సమానంగా చూడటం, పౌరుల హక్కులను కాపాడటం, సామాన్యుడికి సకాలంలో న్యాయం అందించడం! ఈ ప్రమాణాలపై భారత పాలనా వ్యవస్థను అంతర్జాతీయ సూచీ మరోసారి పరిశీలనకు నిలిపింది. ప్రపంచ నిబంధనల పాలన సూచీ--2026లో భారత్ 143 దేశాలు, అధికార పరిధుల్లో 88వ స్థానానికి పడిపోయింది. గత ఏడాది 86వ స్థానంలో ఉన్న భారత్ రెండు స్థానాలు దిగజారింది. మొత్తం స్కోరు 0.49 నుంచి 0.48కు తగ్గింది. అక్టోబరు 21న విడుదలైన ప్రపంచ న్యాయ ప్రాజెక్టు నివేదికలోని ఈ గణాంకాలు దేశ పాలనా వ్యవస్థలోని బలాలు, బలహీనతలను సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి.

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గర్వపడుతుంది. రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులను కల్పించింది. స్వతంత్ర న్యాయవ్యవస్థ, శాసనసభలు, ఎన్నికల సంఘం, సమాచార హక్కు, న్యాయ సమీక్ష వంటి వ్యవస్థలు ప్రజాస్వామ్యానికి రక్షణ కవచాలుగా ఉన్నాయి. అయినప్పటికీ ఈ సంస్థలు కాగితాలపై ఉండటం ఒక్కటే సరిపోదు. వాటి స్వతంత్రత, పనితీరు, ప్రజలకు అందుతున్న ఫలితాలే అసలు ప్రమాణాలు. చట్టాలు ఉన్నాయా అనేదానికంటే అవి ఎంత నిష్పక్షపాతంగా అమలవుతున్నాయి? హక్కులు ఉన్నాయా అనేదానికంటే వాటిని వినియోగించుకునే అవకాశం అందరికీ సమానంగా ఉందా? న్యాయస్థానాలు ఉన్నాయా అనేదానికంటే పేదవాడికి కూడా న్యాయం అందుబాటులో ఉందా? అన్న ప్రశ్నలే కీలకం.

ప్రపంచ న్యాయ ప్రాజెక్టు సూచీ ప్రభుత్వ అధికారాలపై పరిమితులు, అవినీతి నియంత్రణ, బహిరంగ పాలన, ప్రాథమిక హక్కులు, శాంతిభద్రతలు, నియంత్రణ అమలు, పౌర న్యాయం, క్రిమినల్ న్యాయం అనే ఎనిమిది అంశాలను పరిశీలిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 2.15 లక్షలకు పైగా కుటుంబ సర్వేలు, 3,400 మంది న్యాయ నిపుణులు, ఇతర రంగాల నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ సూచీ రూపొందుతుంది. స్కోరు సున్నా నుంచి ఒకటి వరకు ఉంటుంది; ఒకటికి దగ్గరగా ఉంటే నిబంధనల పాలన మరింత బలంగా ఉన్నట్లు అర్థం. అయితే ఇది ఒక అంతర్జాతీయ అంచనా సాధనం మాత్రమే. ఒక్క ర్యాంకుతోనే దేశంలోని ప్రతి న్యాయస్థానం పనితీరును, ప్రతి ప్రభుత్వ శాఖను లేదా ప్రతి పౌరుడి అనుభవాన్ని నిర్ణయించలేం. అయినప్పటికీ విధానపరమైన లోపాలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది.

భారత్ ఉపసూచీలను పరిశీలిస్తే పరిస్థితి మరింత స్పష్టమవుతుంది. బహిరంగ పాలనలో 45వ స్థానం, ప్రభుత్వ అధికారాలపై పరిమితుల్లో 64వ స్థానం సాధించడం కొంత మెరుగైన అంశాలు. కానీ అవినీతి నియంత్రణలో 96వ స్థానం, ప్రాథమిక హక్కుల్లో 103వ స్థానం, శాంతిభద్రతల్లో 115వ స్థానం, పౌర న్యాయంలో 116వ స్థానం, క్రిమినల్ న్యాయంలో 90వ స్థానం ఆందోళన కలిగించే అంశాలు. నియంత్రణల అమలులో భారత్ 77వ స్థానంలో ఉంది. ముఖ్యంగా పౌర న్యాయంలో వెనుకబాటుతనం సామాన్యుల జీవితాలను నేరుగా ప్రభావితం చేసే సమస్యలను ముందుకు తెస్తోంది.

ఒక భూమి వివాదం పరిష్కారం కావడానికి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తే, చిన్న వ్యాపారి తనకు రావాల్సిన బకాయిల కోసం న్యాయపోరాటం చేయలేకపోతే, కుటుంబ హింసకు గురైన మహిళకు రక్షణ పొందడం కష్టమైతే, కార్మికుడికి వేతనం అందక న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తే చట్టం ఉన్నదనే భరోసా మాత్రమే అతనికి సరిపోదు. న్యాయం అందుబాటులో ఉండాలి, ఖర్చు భరించగలిగేలా ఉండాలి, నిర్ణయం సకాలంలో రావాలి. న్యాయం ఆలస్యమైతే బాధితుడికి నష్టం మాత్రమే కాదు, వ్యవస్థపై విశ్వాసం కూడా దెబ్బతింటుంది.

అవినీతి నియంత్రణలో 96వ స్థానం కూడా సమగ్ర చర్యల అవసరాన్ని సూచిస్తోంది. ప్రభుత్వ కార్యాలయంలో చిన్న పని కోసం లంచం అడగడం నుంచి పెద్ద స్థాయి ఆర్థిక అక్రమాల వరకు అవినీతి ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. పారదర్శకమైన టెండర్లు, ప్రభుత్వ కొనుగోళ్ల వివరాల వెల్లడింపు, స్వతంత్ర దర్యాప్తు సంస్థల సమర్థత, ఫిర్యాదుదారుల రక్షణ, దోషులకు సకాలంలో శిక్ష వంటి చర్యలు బలపడాలి. అవినీతి ఆరోపణ వచ్చినంత మాత్రాన ఎవరినీ దోషిగా ప్రకటించలేం; అదే సమయంలో ఆరోపణలను నిష్పక్షపాతంగా విచారించకుండా వదిలేయడమూ సరికాదు. చట్టం రాజకీయ అనుబంధం, హోదా, ఆర్థిక స్థితి ఆధారంగా మారకూడదు.

ప్రాథమిక హక్కుల్లో భారత్ 103వ స్థానంలో ఉండటం మరింత ఆత్మపరిశీలన కోరుతోంది. భావప్రకటనా స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు, వివక్షకు వ్యతిరేక రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి రాజ్యాంగ హామీలు ప్రజాస్వామ్యానికి ప్రాణం. ప్రభుత్వాన్ని విమర్శించడం శత్రుత్వంగా భావించకూడదు. అదే సమయంలో హక్కుల పేరుతో హింసను లేదా చట్టవిరుద్ధ చర్యలను సమర్థించలేం. హక్కుల పరిరక్షణ, చట్టబద్ధమైన బాధ్యతల అమలు రెండూ సమతుల్యంగా సాగాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్వరం బలహీనపడితే అధికార దుర్వినియోగాన్ని గుర్తించడం కూడా కష్టమవుతుంది.

ఇక్కడ ప్రభుత్వానిదే కాకుండా న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ,



శాసనసభలు, స్థానిక సంస్థలు, పౌర సమాజం, మీడియా అందరిదీ బాధ్యత. పోలీసు దర్యాప్తులు నిష్పక్షపాతంగా సాగాలి. విచారణ ఖైదీల హక్కులు కాపాడాలి. న్యాయస్థానాల్లో ఖాళీలను భర్తీ చేయాలి; కేసుల పెండింగ్‌ను తగ్గించేందుకు సాంకేతికతతోపాటు మానవ వనరులను పెంచాలి. ఉచిత న్యాయ సహాయం నిజంగా అర్హులైన పేదలకు చేరాలి. సమాచార హక్కు ద్వారా ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలు, నిధుల వినియోగం, పథకాల అమలు పై వివరాలు అందుబాటులో ఉండాలి.

నిబంధనల పాలన అనేది కేవలం న్యాయశాఖకు సంబంధించిన అంశం కాదు. పెట్టుబడిదారులు వ్యాపారం ప్రారంభించడానికి, చిన్న పరిశ్రమలు విస్తరించడానికి, ఉద్యోగాలు సృష్టించడానికి, ప్రజలు తమ హక్కులపై నమ్మకంతో జీవించడానికి స్థిరమైన చట్టపరమైన వాతావరణం అవసరం. చట్టాలు స్పష్టంగా ఉండి, అందరికీ సమానంగా అమలైతే ఆర్థిక కార్యకలాపాలకు విశ్వాసం పెరుగుతుంది. అదే విధంగా న్యాయం ఆలస్యం, అవినీతి, అనిశ్చితమైన నియంత్రణలు ప్రజలకూ వ్యాపారాలకూ అదనపు భారాన్ని మోపుతాయి.

భారత్ ర్యాంకు రెండు స్థానాలు దిగజారిందని మాత్రమే ఆందోళన చెందడం సరిపోదు; దాన్ని రాజకీయ విమర్శలకు ఆయుధంగా మార్చడం కూడా పరిష్కారం కాదు. ఈ సూచీని ఆధారంగా తీసుకుని ఏ రంగాల్లో మెరుగుదల అవసరమో గుర్తించి, కొలవగల లక్ష్యాలతో సంస్కరణలు చేపట్టాలి. ప్రతి ఏడాది స్కోరు ఎలా మారింది? కేసుల పరిష్కారానికి పట్టే సమయం తగ్గిందా? అవినీతి ఫిర్యాదులపై చర్యలు పెరిగాయా? పోలీసు దర్యాప్తుల నాణ్యత మెరుగైందా? పౌర హక్కుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలకు ప్రభుత్వాలు గణాంకాలతో సమాధానం చెప్పాలి.

రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులు పాలకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడకూడదు. చట్టం ముందు సామాన్యుడికీ శక్తిమంతుడికీ ఒకే ప్రమాణం ఉండాలి. న్యాయం కొనగలిగినవారికే కాదు, న్యాయం కోసం ఎదురుచూసే ప్రతి పౌరుడికీ అందాలి.

ప్రపంచ నిబంధనల పాలన సూచీలో 88వ స్థానం భారత్ ప్రజాస్వామ్యానికి అంతిమ తీర్పు కాదు; కానీ నిర్లక్ష్యం చేయదగిన హెచ్చరిక కూడా కాదు. ఎన్నికల్లో గెలవడం ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది.. రాజ్యాంగానికి లోబడి పాలించడం ఆ అధికారానికి నైతికతను ఇస్తుంది. అధికారం చట్టానికి లోబడినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది; న్యాయం అందరికీ అందినప్పుడే రాజ్యాంగం నిజమైన అర్థంలో జీవిస్తుంది!

(కాలగిరి శ్రీనివాసరెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్, సెల్: 9010128884)



చిట్యాలలో శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి భూమిపూజ



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 30 (సింగిడి): కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణ మందిరానికి భూమిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కె. మదన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలే కాకుండా గ్రామీణ సమాజంలో భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ముఖ్యంగా శ్రీకృష్ణ మందిరం నిర్మాణం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో సంతోషాన్ని కలిగించే విషయమని పేర్కొన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు మానవ జీవితానికి మార్గదర్శకమని, ధర్మం, కర్తవ్యం, మానవత్వం, సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆలయాల నిర్మాణం వల్ల గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెరగడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడతాయని తెలిపారు. శ్రీకృష్ణ మందిర నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరగా పూర్తయి భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి సభకు కదిలిన మానకొండూర్ టీఆర్ఎస్ దళం

చెన్నమల్ల చైతన్య ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన శ్రేణులు



అభిషేక్ ముదిరాజ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు. సభను విజయవంతం చేసేందుకు మానకొండూర్ నియోజకవర్గం నుండి కదిలివెళ్లినట్లు నాయకులు పేర్కొన్నారు.

మానకొండూర్, అక్టోబర్30(సింగిడి): ఇంద్రవెల్లిలో నిర్వహించిన టీఆర్ఎస్ పాంచాజన్య సంకల్ప సభకు మానకొండూర్ నియోజకవర్గం నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమల్ల చైతన్య ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఈ సభకు హాజరయ్యారు. సభలో పాల్గొన్న వారిలో మండల అధ్యక్షులు వేల్పుల సంపత్ యాదవ్, శంకరపట్నం మండల ప్రెసిడెంట్ నందెల రంజిత్, గన్నేరువరం మండల ప్రెసిడెంట్ గువ్వా

మదర్ తెరిసా హైస్కూల్లో అభయాన్ జాతీయ కార్యక్రమం





ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్టోబర్ 30 (సింగిడి): భువనగిరి పట్టణంలో మదర్ థెరిస హై స్కూల్ లో సురక్షిత్ బచ్ పన్ అభియాన్ జాతీయ కార్యక్రమంలో భాగంగా భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి, భువనగిరి ఎక్సయిజ్ ఎస్.ఐ అజీమ్ , న్యాయ సహాయ న్యాయవాది ఎస్. సాయి శ్రీనివాస్, భరోసా కేంద్రం ఇన్చార్జ్ ఎస్.ఐ సంధ్య, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ దశరథ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు పోక్సో, బాల కార్మిక నిషేధం, సైబర్ క్రైమ్, బాలల హక్కులు, మాదక ద్రవ్యాల వినియోగం, దుష్ప్రలితాలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ పోక్సో చట్టం ద్వారా పిల్లలను సమర్థవంతంగా రక్షించడానికి మరియు వారికి న్యాయం చేకూర్చడానికి సమాజంలోని అనేక వర్గాల వారి సమష్టి పాత్ర మరియు సహకారం అత్యంత ముఖ్యమని, పిల్లలు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించుకోవాలని,ఎటువంటి భయం లేకుండా తల్లి తండ్రులకు లేదా ప్రధానోపాధ్యాయునికి ప్రతి విషయాన్ని పంచుకోవాలని, పాఠశాలల్లో పిల్లలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని, పిల్లలపై ఎక్కడైనా వేధింపులు జరుగుతున్నట్లు తెలిస్తే, చట్టం ప్రకారం వెంటనే పోలీసులకు లేదా బాలల సంక్షేమ కమిటీకి సమాచారం అందించాల్సిన చట్టపరమైన బాధ్యత తీసుకోవాలని, బాలల సంక్షేమ కమిటీ ఆపదలో ఉన్న లేదా వేధింపులకు గురైన పిల్లలకు తక్షణ ఆశ్రయం, రక్షణ, పునరావాసం మరియు కౌన్సెలింగ్ అందిస్తాయని, బాధితులైన పిల్లలకు మరియు వారి కుటుంబాలకు ఉచితంగా న్యాయవాదిని సమకూర్చడం మరియు ప్రభుత్వపరంగా అందవలసిన నష్టపరిహారం లేదా సహాయాన్ని అందించడంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సహకరిస్తుందని, పిల్లలపై ఎక్కడైనా అఘాయిత్యాలు జరుగుతున్నట్లు తెలిసినా లేదా అనుమానం వచ్చినా, వెంటనే 1098 నంబర్‌కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పిల్లల సంరక్షణ శాఖలన్ని సమన్వయంతో పనిచేసినప్పుడే పిల్లలకు నిజమైన రక్షణ మరియు భద్రత లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత వింగ్ జిల్లా అధ్యక్షుడిగా చంటి శ్రీనివాస్

తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా కమిటీలో నియామకం



కరీంనగర్, అక్టోబర్30(సింగిడి): తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా దళిత వింగ్ అధ్యక్షుడిగా చంటి శ్రీనివాస్ నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ప్రకటించిన జిల్లా అనుబంధ విభాగాల కమిటీలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా చంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కవితకు, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దళితుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తూనే పార్టీ బలోపేతానికి పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం.. గుంతల రోడ్డుపై గమ్యం చేరేదెలా?

పద్మాజివాడి ఎక్స్‌రోడ్డు నుంచి బాన్సువాడ వెళ్లే రహదారి అధ్వానం

ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలి..

మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 30 (సింగిడి): ప్రజల రాకపోకలకు ఎంతో కీలకమైన రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్‌రోడ్డు నుంచి బాన్సువాడ వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన స్థితికి చేరుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతలు ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అడుగడుగునా గుంతలే.. ప్రయాణమంతా ప్రమాదభయమే!

ఈ రహదారిపై ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో వాహనాలపై నియంత్రణ కోల్పోయే పరిస్థితులు ఎదురవుతున్నాయి. వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము లేవడంతో ప్రయాణికులకు మరింత ఇబ్బంది కలుగుతోంది.

ఇప్పటికే ప్రమాదాలు.. మరెంతకాలం నిర్లక్ష్యం?

ఈ రహదారిపై ఇటీవల రెండు కార్లు ఢీకొన్న ఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో ఎదురెదురుగా వచ్చే వాహనాల మధ్య ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజలు ప్రయాణించే ఈ మార్గం ఇంత అధ్వానంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

ప్రజాప్రతినిధుల రాకపోకలు ఉన్నాపట్టించుకునేదెవరు?

ప్రజాప్రతినిధులు సైతం ఇదే రహదారి మీదుగా వివిధ కార్యక్రమాలు, శుభకార్యాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అయినప్పటికీ రహదారి దుస్థితి పరిష్కారానికి తగిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధికారుల దృష్టికి వెళ్లడం లేదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

తక్షణ మరమ్మతులు చేపట్టాలి

సంబంధిత శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో రహదారిని పరిశీలించి ప్రమాదకరంగా మారిన గుంతలను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. ముందుగా గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, అనంతరం అవసరమైన నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా?

ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన తర్వాత హడావుడిగా చర్యలు చేపట్టడం కంటే, ప్రమాదాలు జరగకముందే అధికారులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి పద్మాజివాడి ఎక్స్‌రోడ్డు నుంచి బాన్సువాడ వైపు వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఓటు హక్కుల పరిరక్షణ కోసం ఛలో ఢిల్లీ

కామారెడ్డి నుంచి ఢిల్లీకి కాంగ్రెస్ శ్రేణుల పయనం

బస్సును జెండా ఊపి ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్



కామారెడ్డి, అక్టోబర్ 30 (సింగిడి): ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ప్రజాస్వామ్య ర్యాలీలో పాల్గొనేందుకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఛలో ఢిల్లీ యాత్రకు బయలుదేరిన బస్సును జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ప్రతి పౌరుడికి తన ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ అంశాలపై తమ నిరసన, అభిప్రాయాలను ఢిల్లీ వేదికగా తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.

మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలి

జిల్లా కలెక్టర్



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్టోబర్ 30 (సింగిడి): మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వివిధ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సంఘం (సంఘబంధం) సమావేశం మరియు మహిళా సంఘాల సభ్యుల స్క్రీనింగ్ క్యాంపును జిల్లా కలెక్టర్ సందర్శించి, మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అందిస్తోందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తమ నైపుణ్యాలు, ఆసక్తులకు అనుగుణంగా టైలరింగ్, కిరాణా దుకాణాలు, కంప్యూటర్ కేంద్రాలు, డ్రోన్ సేవలు, వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు తదితర స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా మహిళలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి, అర్హతను బట్టి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు పొందేలా మార్గదర్శకత్వం కల్పిస్తామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా యూనిఫామ్‌ల తయారీ, క్యాంటీన్ల నిర్వహణ వంటి ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. అలాగే, మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొందరి వైద్య పరీక్షల నివేదికలు ఆలస్యమైనప్పటికీ, త్వరలోనే సంబంధిత మహిళలందరికీ పూర్తి నివేదికలు అందజేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఆలేరు, గ్రామ సర్పంచ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత అధికారులు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

బండి సంజయ్ సహకారంతో రూ.17 కోట్ల నిధులు అవసరమైతే మరిన్ని కేటాయిస్తాం

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, అక్టోబర్30(సింగిడి): నగరంలోని డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి రూ. 17 కోట్లతో జీవ వ్యర్థాల శుద్ధి ప్రక్రియ చేపట్టనున్నామని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపుతామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో ఈ నిధులు సాధించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. అదనంగా యూసీఎఫ్ పథకం కింద రూ. 80 కోట్లు కేటాయించామని, చెత్త శుద్ధి పనులు కూడా చేపడతామని తెలిపారు. శుక్రవారం 41వ డివిజన్ కట్ట రాంపూర్‌లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ నాంపల్లి కవిత శ్రీనివాస్‌తో కలిసి రూ. 12 లక్షల సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మురుగు కాలువల పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. డివిజన్‌లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి తమ పాలకవర్గం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటుంటే కొందరు నాయకులు రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని అన్నారు. 41వ డివిజన్ అభివృద్ధికి యూఐడీఎఫ్ పథకం కింద సుమారు రూ. 40 కోట్లు కేటాయించామని, త్వరలో పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ లచ్చిరెడ్డి, ఏఈ భీంవర్ధన్‌రెడ్డి, నగరపాలక సంస్థ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

యెల్లంపేటలో ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడి

• స్కూటీపై 10 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా మహిళ పట్టివేత



కామారెడ్డి, అక్టోబర్ 30 (సింగిడి): అక్రమ మద్యం రవాణాపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం యెల్లంపేట గ్రామ పరిధిలో శుక్రవారం నిర్వహించిన రూట్ వాచ్‌లో అక్రమంగా నాటుసారా తరలిస్తున్న ఓ మహిళను ఎక్సైజ్ అధికారులు గుర్తించి పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ప్రొహిబిషన్ కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జోన్, ఎక్సైజ్ కానిస్టేబుళ్ల మహమ్మద్ గోరి, పవన్ తదితర సిబ్బంది యెల్లంపేట గ్రామ పరిసర ప్రాంతాల్లో రూట్ వాచ్ నిర్వహించారు. గ్రామ పరిధిలో అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల సమయంలో హీరో యాక్టివా స్కూటీపై నాటుసారాను తరలిస్తున్న యెల్లంపేట గ్రామానికి చెందిన గుగులోత్ సుగుణ (భర్త: రాజు)ను ఎక్సైజ్ సిబ్బంది గుర్తించారు. ఆమె వద్ద తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 10 లీటర్ల నాటుసారా బయటపడింది. దీంతో ఎక్సైజ్ అధికారులు నాటుసారాను స్వాధీనం చేసుకుని, ఆమెపై ప్రొహిబిషన్ చట్టం కింద కేసు నమోదు చేశారు.

అక్రమ మద్యం కార్యకలాపాలపై కఠిన చర్యలు

ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ.. నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటుసారా వినియోగం, విక్రయాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. అక్రమ మద్యం తయారీ లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అక్రమ మద్యం కార్యకలాపాల నియంత్రణలో భాగంగా జిల్లావ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు, రూట్ వాచ్‌లు, ఆకస్మిక దాడులు నిరంతరం కొనసాగిస్తామని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.

మృతి చెందిన సంఘ సభ్యులకు ఆర్థికసాయం



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్టోబర్ 30 (సింగిడి): భువనగిరి మండలం చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లోని వీరవేల్లి గ్రామ సభ్యులు మారెడ్డి నర్సిరెడ్డి, తీగల సిద్ధమ్మ, షాక్ ఫాతిమా లు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పిఏసిఎస్ చైర్మన్ జిలుగు సతీష్ పవన్ శుక్రవారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు డివిడెండ్ నిధుల నుండి ఒక్కొక్కరికి 30 వేల చొప్పున 90 వేల చెక్కులను చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం ఉప్పలయ్య, సుర్వి కృష్ణ, సిలువేరు నరేష్, పాక వెంకటేష్, మాటూరి నవనీత, నాగరాజు తోటకూరి శంకరయ్య, సీఈఓ నల్లమాసు రాములు రైతులు పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో అర్విన్ ట్రీ పాఠశాలలో ఆరోగ్య శిబిరం

350 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కఠారి



కరీంనగర్, అక్టోబర్30(సింగిడి): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో అర్విన్ ట్రీ పాఠశాలలో పాఠశాల ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సుమారు 350 మంది విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి, దంత, చర్మ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కఠారి విద్యార్థులు ప్రత్యేక వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఐఎంఏ కార్యదర్శి, చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ చల్లూరి విజయ్‌కుమార్ పోషకాహార ప్రాముఖ్యతను వివరించి, అవసరమైన వారికి ఉచిత వైద్య సంప్రదింపులు, ప్రయోగశాల పరీక్షల్లో రాయితీ కల్పిస్తామని తెలిపారు. ఐఎంఏ కోశాధికారి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ ఆడెపు మానస కౌమార బాలికలకు రుతుక్రమం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీరామోజు సంధ్యారాణి, డాక్టర్ జాపలి రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ అక్షయ్, డాక్టర్ పవిత రెడ్డి, డాక్టర్ గీతారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి, వైద్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

21 గ్రామాల్లో 17 శాతం హెచ్ఆర్ఏ అమలు చేయాలి

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌కు ఉద్యోగ సంఘాల జేఏసీ వినతి



కరీంనగర్, అక్టోబర్30(సింగిడి): నగరపాలక సంస్థకు 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గృహ అద్దె భత్యం (హెచ్ఆర్ఏ)ను తిరిగి 17 శాతానికి పెంచాలని ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. గతంలో నిర్వహించిన సర్వే ఆధారంగా కరీంనగర్ సమీపంలోని 21 గ్రామాలకు హెచ్ఆర్ఏను 11 నుంచి 17 శాతానికి పెంచుతూ 2025 సెప్టెంబర్ 26న గెజిట్ జారీ అయిందని నాయకులు తెలిపారు. అయితే ప్రభుత్వ ప్రత్యేక అనుమతి లేదనే కారణంతో తిరిగి 11 శాతానికి తగ్గించడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. గత ఉత్తర్వులు, గెజిట్‌ను పరిగణనలోకి తీసుకొని 17 శాతం హెచ్ఆర్ఏ అమలుకు ప్రభుత్వ ఆమోదం పొందేలా ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మురికి కాలువ నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తాం



- పట్టణ నడిబొడ్డు మీదుగా వెళుతున్న ప్రధాన మురికి కాలువ "పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్"
- పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్, వార్డుల కౌన్సిలర్లు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): పట్టణంలోని పలు వార్డుల మీదుగా ప్రవహిస్తూ నివాసులను ఇబ్బందుల పాలు చేస్తున్న ప్రధాన మురికి కాలువ దుర్గంధపు ఇబ్బందులను తొలగిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి సంబంధిత వార్డు కౌన్సిలర్లు అధికారులతో కలిసి శుక్రవారం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మురికి కాలువల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను బహిరంగ ప్రదేశాలలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగిస్తూ మురికి కాల్వలలో పూడిక తీస్తూ నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా గత శనివారం నుండి నెహ్రూనగర్, సుభాష్నగర్, గాంధీనగర్ లా మీదగా ప్రవహిస్తున్న ప్రధాన మురికి కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మురికి షీల్డ్ ను, కాల్వ వెంట పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రధాన మురుకి నీటి కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన నుండి ఇప్పటివరకు కాలువలో నీటి ప్రవాహ వ్యవస్థ కాస్త మెరుగుపడిందని, సాధ్యమైనంత త్వరలోనే పూర్తిస్థాయిలోనే కాలువలో మురికినీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్లాస్టిక్ వ్యర్థాలను పిల్ట్ తొలగిస్తామని అన్నారు. ఈ పర్యవేక్షణలో వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు దార్ణం అరుణ లక్ష్మీనారాయణ, గుండ్లపల్లి నీరజ పూర్ణ చందర్, మెరుగు మంజుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్ణం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, గుండ్లపల్లి గౌతమ్, మున్సిపల్ డీఈ వాణి, ఏఈ నరసింహస్వామి, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో 15 రోజుల ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రానున్న 15 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి పట్టణాల్లో సంపూర్ణ పారిశుధ్యం సాధించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్లు, వీధులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పూర్తిస్థాయిలో తొలగించాలని, డ్రైనేజీల్లో పూడిక తీసి మురుగునీటి నిల్వలను అరికట్టాలని స్పష్టం చేశారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పైప్‌లైన్ లీకేజీలను తక్షణమే అరికట్టాలని కలెక్టర్ సూచించారు. తాగునీటిని వృథా చేసేవారికి జరిమానాలు విధించాలని ఆదేశించారు. అలాగే, రానున్న రెండు నెలల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పన్నుల వసూళ్లను పెంచాలని, అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గ్రాంట్ల కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, డంప్ యార్డుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాజన్న జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో

రన్నరప్‌గా నిలిచిన సిరిసిల్ల పోలీస్ జట్టు

క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత రెండు రోజులుగా నిర్వహించిన రాజన్న జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో సిరిసిల్ల పోలీస్ క్రికెట్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. గురువారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్ఐ ఆధ్వర్యంలో బరిలోకి దిగిన సిరిసిల్ల జట్టు అద్భుతమైన ఆటతీరును కనబరిచి రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జట్టు సభ్యులను అభినందించారు. క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమిష్టి కృషి, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్, ఆర్.ఎస్.ఐ దిలీప్, శ్రీనివాస్, క్రికెట్ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీకి కాంగ్రెస్ శ్రేణులు

40 మందితో బస్సు ప్రారంభం జెండా ఊపిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్



కరీంనగర్, అక్టోబర్ 30 (సింగిడి): ఏఐసీసీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ఓటు బచావో--దేశ్ బచావో' సభలో పాల్గొనేందుకు కరీంనగర్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుమారు 40 మందితో ఏర్పాటు చేసిన బస్సును పార్టీ నగర అధ్యక్షుడు డా. వైద్యుల అంజన్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటానికి మద్దతుగా ఢిల్లీ సభకు వెళ్తున్నట్లు తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు ఉద్యమం కొనసాగుతుందని, సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటం స్ఫూర్తితో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అహ్మద్ అలీ, నాత శ్రీనివాస్, షాబాజ్ ఖాన్, షేక్ అజీముద్దీన్, యాకూబ్ పాషా, ఎం.డి. ఇమ్రాన్, ధ్యావ శ్రీనివాసరెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, పంజాల స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో కరువు కాదు... కాంగ్రెస్ తెచ్చిన కరువు..

రాష్ట్రంలో తుగ్లక్ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): ఎల్‌నినోతో వచ్చిన కరువు కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు.. రైతులను కడుపు లో పెట్టుకుని . రైతులకు సాగు నీరు ఇచ్చి రైతు బంధు,రైతు భీమా ఇచ్చి, పంటలను కొని రైతులకు అండగా నిలిచిన ఘనత కెసిఆర్ ది... రాష్ట్రం లో తుక్లక్ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్ పాలన లో కరెంట్ ఎట్లా ఉన్నది...మీ కాంగ్రెస్ పాలన లో కరెంట్ ఎట్లా ఉన్నదో గ్రామాల్లో రైతులు,ప్రజలు చెపుతారు.కెసిఆర్, కేటీఆర్ పై విప్ ఆది శ్రీనివాస్ **నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలి...**
కేసీఆర్ కేటీఆర్ ల పై విమర్శించే స్థాయి నీకు లేదని హెచ్చరిక కూ టి లో రాయి తీయ నో డు...ఏట్లో రాయి తీస్తాడా? ఆది శ్రీనివాస్ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు నీ నియోజక వర్గం వేములవాడ లో కరువు ఉన్నదా? లేదా? ప్రజలను అడుగుతే చెపుతారు. చేతనైతే .వేములవాడ ఆలయాన్ని యాదాద్రి ఆలయం తరహా లో రాజన్న ఆలయాన్ని దమ్ముంటే నిర్మించు...సిమెంట్ తో కాదు..శిలల తో కట్టాలి.. కమిషన్ ల తో ఆలయ నిర్మాణం చేస్తున్నారు.. అబద్ధపు మాటలు చెప్పి..పబ్బం గడుపుతున్నావ్ అని విమర్శించారు. ఇప్పటికైన ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనియెడల ప్రజాక్షేత్రం లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాటలు హాస్యాస్పదం గా ఉన్నవి. వరి వేయొద్దని రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ అడగడం.ఇప్పటి వరకు చూడలేదు రైతులకు సర్కార్ ఏం చేసింది? కన్నెపల్లి నుంచి నీటి ఎత్తి పోయకుండా.. కిందకు నీళ్లు పోతుంటే చోద్యం చేస్తున్నారు.. కేసీఆర్,కేటీఆర్ లను తిట్టడమే విప్ ఆది శ్రీనివాస్ పని పెట్టుకున్నాడు..రేవంత్ రెడ్డి మెప్పు కోసం ఆరాట పడుతున్నాడు.అన్ని రంగాలకు హాలిడే, అంక్షలు పెట్టిన కాంగ్రెస్ సర్కార్.బేకార్ మాటలు బంద్ చేసి, రైతులకి ఏ విధంగా న్యాయం చేయాలి..? ఏం చేయాలో? ఏ విధంగా ఆదుకోవాలి అని ఆలోచించాలి.మూసి సుందరి కరణ తొందరెందుకు? ప్రజాధనం వృథా చేయకుండా రైతుల్ని ఆదుకోవాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటు పడాలి..లాభ నష్టాలు గురించి ఆలోచించవద్దు. ఇప్పటికైన విమర్శలు మానుకుని, రైతుల్ని ఆదుకోవాలి..ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవ రెడ్డి, కుంబాల మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్,సింగిల్ విండో చైర్మన్ లు బండి దేవదాస్ గౌడ్, గుండారపు కృష్ణారెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు,బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

ప్రభుత్వ గడువులోగా సీఎంఆర్ బియ్యం సరఫరా పూర్తి చేయాలి...

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): ఖరీఫ్, రబీ 2025-26 సీజన్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరా ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2025-26లో పెండింగ్‌లో ఉన్న 1,08,400 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌లో ఇప్పటివరకు 63 శాతం రబీ 2025-26కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 1,19,408 మెట్రిక్ టన్నుల్లో 56 శాతం మాత్రమే సరఫరా జరిగిందని తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఖరీఫ్ 2026-27 సీజన్‌లో జిల్లాలోని 2,15,000 ఎకరాల్లో వరి సాగు ద్వారా 4,96,650 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా 55 శాతం మేర అంటే 2,75,316 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 312 కేంద్రాల ద్వారా సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. నవంబర్ రెండో వారం నుంచి 14 మండలాల్లో ధాన్యం రాక ప్రారంభమవుతుందని, ముఖ్యంగా కేఎన్ఎం 1638 రకం ధాన్యం 1.85 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు, ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేళ్లు, గన్నీ సంచులలో ఉన్న కొరతను అధిగమించేందుకు ఇప్పటికే ఇండెంట్ పెట్టామని, కొనుగోళ్లు అయ్యేనాటికి పరికరాలన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ?జిల్లాలో ఉన్న 5,17,700 మెట్రిక్ టన్నుల గోదాముల నిల్వ సామర్థ్యం ఇప్పటికే నిండిపోయినందున, అదనంగా 1,62,500 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వకు స్థలాలను గుర్తించామని తెలిపారు. ధాన్యం నిల్వకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అదనపు గోదాములు, ఈ నెలాఖరులోగా సీఏపీ నిల్వల స్థలాలను సిద్ధం చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ పరీక్షలు, తూకం, నాణ్యత పరిశీలన పారదర్శకంగా జరగాలనిరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు తమ వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అవగాహన కార్యక్రమం

పోక్సో కోర్టు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి రాధిక జైస్వాల్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): పిల్లల రక్షణ, హక్కులు, వ్యక్తిగత భద్రతపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, బాలలపై జరిగే లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని పోక్సో కోర్టు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి రాధిక జైస్వాల్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంబేద్కర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలలపై లైంగిక నేరాలకు పాల్పడితే విధించే శిక్షలు, బాలల చట్టపరమైన హక్కులు, రక్షణ చర్యలు మరియు అందుబాటులో ఉన్న న్యాయ పరిష్కార మార్గాల గురించి వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం, అనుచిత ప్రవర్తనను గుర్తించడం గురించి తెలిపారు.అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టే యొక్క ఉపయోగం, దాని నిర్వహణ ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించి, తమకు ఎదురయ్యే వేధింపులు, దుర్వినియోగం లేదా భద్రతకు సంబంధించిన సమస్యలను నిర్భయంగా ఫిర్యాదుల పెట్టె ద్వారా తెలియజేయవచ్చని ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండటం ఎంతో అవసరమని, పిల్లలపై జరిగే నేరాలను నివారించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సమిష్టిగా బాధ్యత వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉన్న న్యాయ పరిష్కారాల గురించి వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు అందించిన అవగాహన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.బాలల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత.., బాలల హక్కులను కాపాడుతూ, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల. ప్రధానోపాధ్యాయురాలు ఎన్. రమాదేవి, ప్రభుత్వ న్యాయవాది కల్యాణ్ చక్రవర్తి, లోక్ అదాలత్ సభ్యులు. చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు,. పెంట శ్రీనివాస్.కుంట శ్రీనివాస్, కళ్యాణి, జైశ్వర్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో ఘనంగా అండర్-17 వాలీబాల్ టోర్నమెంట్....

క్రీడాకారులకు అండగా రేవంత్ సర్కార్

ప్రభుత్వ విప్ విజయరమణారావు



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 70వ ఎస్జీఎఫ్ ఈస్ట్ విలేజ్ కరీంనగర్ జిల్లా అండర్-17 బాలురు, బాలికల వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై, టాస్ వేసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల ఆటతీరును పరిశీలించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో రూ. 1.40 కోట్లతో చేపట్టిన హైస్కూల్ భవన తరగతి గదుల నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి విప్ విజయరమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, మెరుగైన విద్యా ప్రమాణాలు, సకల సౌకర్యాలతో ప్రతి నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అందులో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గానికి మంజూరైన రూ. 8 కోట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సుల్తానాబాద్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలోనే ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే జూన్ మాసాంతానికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సుల్తానాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, అదనపు గదుల నిర్మాణం కోసం రూ. 3 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, వాలీబాల్ సంఘం జిల్లా అధ్యక్షులు, వ్యాయామ దర్శకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యతోపాటు విభిన్న అంశాల్లో విద్యార్థుల ప్రతిభ

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఉత్తమ చిత్రాలు గీసిన టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ బోయినపల్లి
- విద్యార్థులకు అభినందన



రాజన్నసిరిసిల్లప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): ప్రభుత్వ విద్యాలయాల లోని విద్యార్థులు విద్యతో పాటు విభిన్న అంశాల్లో ప్రతిభ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బోయినపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థులు కె. వెంకటేష్ బాబు, కె. కార్తీక్ కె. శ్రీవాస్తవ్, యు.రాణాప్రతాప్ గీసిన చిత్రాలను శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి ఆ విద్యార్థులను అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మ్యూజిక్ లో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు. టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ బోయినపల్లి విద్యార్థులు గురుకుల విద్యాసంస్థల రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపారని తెలిపారు. అలాగే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ లో సైతం అ-ర్హత సాధించారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటుగా ఖాళీ సమయాల్లో విద్యాసంస్థల్లో ఉన్న టీచర్ల సహాయంతో తమకు ఇష్టం ఉన్న అంశాల్లో నైపుణ్యాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలు లేదా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మ్యూజిక్ లో నిత్యం సాధన చేయాలని సూచించారు.కార్యక్రమంలో బోయినపల్లి మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథం, ఆర్ట్ టీచర్ వీణా దేవి విద్యార్థులు ఉన్నారు.

డిఎంహెచ్వో, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ లకు షోకాజ్ నోటీసులు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్టోబర్ 30 (సింగిడి): టి-హబ్ వైద్య నివేదికల జాప్యంపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి డిఎంహెచ్ఓ తో సహా పలువురు అధికారులకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లాలోని టి-హబ్ కార్యక్రమం కింద నిర్వహించే ఉచిత వైద్య పరీక్షల శాంపిళ్ల సేకరణ, అలాగే వాటి రిపోర్టులను సకాలంలో అందించడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం .మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణ్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ వి.వంశీ కృష్ణ కు నోటీసులు జారీ చేశారు.

తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

మిషన్ భగీరథ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే వేసవి కాలం ముగిసే వరకూ జిల్లాలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేసవి కాల సన్నద్ధత, తాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అగ్రహారం, రుద్రవరం పంప్‌హౌస్‌లలోని పంపుసెట్లను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని, ఇంకా కావలసిన యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.
సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రాములు, ఈఈలు ముజాహిద్ అస్వర్, సుమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాము, విశ్వన్ పాల్గొన్నారు.

టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ



కరీంనగర్, అక్టోబర్ 30(సింగిడి): కరీంనగర్ టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ దినచర్య పుస్తకం, కేసుల నమోదు పత్రాలు, పెండింగ్ కేసులు, రౌడీషీటర్ల రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణ, స్వాగత కేంద్రం, నిర్బంధ గదిని తనిఖీ చేశారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని త్వరితగతిన న్యాయం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించరాదని, పట్టణంలో నిరంతర గస్తీ, నిఘా కొనసాగిస్తూ నేరాల నియంత్రణకు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



హై హీల్స్‌ తో పాదాలపై ప్రెజర్

అరికాళ్లలో ఆనెలు తగ్గడానికి చిట్కాలు

మన ఇంట్లో ఉండే సాల్ట్ + నువ్వుల నూనె బేకింగ్ సోడా చాలు!

కొందరికి నడిచేటప్పుడు పాదాల అడుగుభాగంలో లేదా వేళ్ల సందుల్లో ఏదో ముల్లు గుచ్చుకున్నట్లు విపరీతమైన నొప్పి వస్తుంటుంది. పాదాల చర్మం గట్టిపడి ఏర్పడే ఆనెలు వల్ల కావచ్చు. బిగుతుగా ఉండే షూస్, హై హీల్స్ వాడినా, పాదాలపై విపరీతమైన ప్రెజర్ పడినా ఈ సమస్య వస్తుంది. ఒక్కోసారి ఆనెలు కారణంగా నడవటం కూడా ఇబ్బందిగా మారుతుంది. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. మన వంటింట్లో దొరికే వాటితోనే ఈ గట్టి చర్మాన్ని సులభంగా కరిగించి, ఆనెలను పూర్తిగా తరిమికొట్టే అద్భుతమైన ఇంటి చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

ఎప్సమ్ సాల్ట్ నీటిలో పాదాలు నానబెట్టడం

పాదాల ఆనెల చికిత్సలో అడుగు గట్టిపడిన చర్మాన్ని ముందుగా మెత్తబరచాలి. దీని కోసం ఒక టబ్‌లో గిన్నెలో పాదాలు మునిగేంత గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. అందులో రెండు నుంచి మూడు పెద్ద చెంచాల ఎప్సమ్ సాల్ట్ వేసి బాగా కలపాలి. ఈ నీటిలో మీ పాదాలను కనీసం 15 నుంచి 20 నిమిషాల పాటు నానబెట్టి ఉంచాలి. గోరువెచ్చని నీరు, ఎప్సమ్ సాల్ట్ చర్మంలోకి లోతుగా ఇంకి, ఆనె వద్ద ఉన్న బిగుతుగా మారిన చర్మకణాలను మెత్తగా మారుస్తాయి. ఎప్సమ్ సాల్ట్‌లో ఉండే మెగ్నీషియం సల్ఫేట్ పాదాల వాపును, నొప్పిని తగ్గిస్తుందని జీజణ= అధ్యయనం పేర్కొంది. పాదాలు బాగా నానిన తర్వాత ప్యూమిస్ స్టోన్ సహాయంతో ఆనె ఉన్న భాగంలో గుండ్రంగా, సున్నితంగా రుద్దాలి. దీంతో పైపొరలోని మృతకణాలు సులభంగా రాలిపోతాయి.

యాపిల్ సైడర్ వెనిగర్ థెరపీ

యాపిల్ సైడర్ వెనిగర్ ఆనెల నుంచి ఉపశమనం పొందడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఖజేమీ అధ్యయనం పేర్కొంది. ఒక చిన్న కాటన్ బాల్‌ను తీసుకుని యాపిల్ సైడర్ వెనిగర్‌లో బాగా తడపాలి. ఈ కాటన్ బాల్‌ను నేరుగా ఆనె ఉన్న భాగంపై ఉంచి, అది కదలకుండా ఒక బ్యాండేజ్, మెడికల్ ప్లాస్టర్‌ను అంటించాలి. దీన్ని రాత్రంతా అలాగే ఉంచి, ఉదయాన్నే తీసేసి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. యాపిల్ సైడర్ వెనిగర్‌లో సహజ సిద్ధమైన ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది. ఈ యాసిడ్ గుణం ఆనెలోని మందపాటి, గట్టిపడిన కెరాటిన్ పొరలను కరిగించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. అంతేకాకుండా, దీనిలోని యాంటీ-బాక్టీరియల్ గుణాలు ఆనె చుట్టూ ఎలాంటి ఇన్ఫెక్షన్లు చేరకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి.

వెల్లుల్లి, నువ్వుల నూనె

మన వంటింట్లో లభించే వెల్లుల్లి ఆనెల నివారణలో ఔషధంగా పనిచేస్తుంది. రెండు, మూడు తాజా వెల్లుల్లి రెబ్బలను తీసుకుని మెత్తగా దంచాలి. ఇందులో కొన్ని చుక్కల నువ్వుల నూనె కలిపి చిక్కటి పేస్ట్‌లా తయారు



చేయాలి. ఈ పేస్ట్‌ను ఆనె ఉన్న ప్రదేశంలో మందంగా రాసి, దానిపై కాటన్ ఉంచి బ్యాండేజ్ వేయాలి. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఈ చిట్కా పాటించాలి. వెల్లుల్లిలో ఉండే 'అల్లిసిన్' అనే కాంపౌండ్‌లో బలమైన యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది ఆనె మూలాల్లోకి వెళ్లి, అక్కడ రక్తం సరిగ్గా ప్రసరించేలా చేస్తుంది. ఆనె వల్ల వచ్చే పొడిచే నొప్పి నుండి ఇది తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. క్రమంగా ఆనె పరిమాణాన్ని తగ్గిస్తుంది.

బేకింగ్ సోడా, నిమ్మరసం ఎక్స్‌ఫోలియేషన్

బేకింగ్ సోడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా తీసుకుని, అందులో కొన్ని చుక్కల తాజా నిమ్మరసం, కొద్దిగా నీళ్ల కలిపి మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఆనెపై రాసి సున్నితంగా 2-3 నిమిషాలు మసాజ్ చేసి, ఆపై 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసి, తడి లేకుండా తుడవాలి. బేకింగ్ సోడా చర్మపు pH స్థాయిలను సమతుల్యం చేస్తుంది. నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్, బేకింగ్ సోడా కలిసి ఆనె గరుకుదనాన్ని, గట్టిదనాన్ని వేగంగా కరిగిస్తాయి. ఇది రోజూ ట్రై చేస్తే ఇది మృతకణాలను తొలగించి, ఆ ప్రదేశంలో కొత్త, మృదువైన చర్మం రావడానికి హెల్ప్ అవుతుంది.

కలబంద గుజ్జు..

కలబంద చర్మానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. తాజా కలబంద గుజ్జును ఆనె ఉన్న భాగంలో రాసి 5 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. ఆరిపోయిన తర్వాత మళ్లీ కొద్దిగా అప్లై చేసి వదిలేయాలి. ఇలా రోజుకు 3 నుంచి 4 సార్లు క్రమం తప్పకుండా చేస్తూ ఉండాలి. ఆనెలు ఏర్పడటానికి ప్రధాన కారణం చర్మం తీవ్రమైన ఒత్తిడికి గురై తేమను కోల్పోవడమే. కలబందలో ఉండే నేచురల్ ఎంజైమ్‌లు, కూలింగ్ ప్రాపర్టీస్ గట్టిపడిన ఆనె చర్మానికి లోతైన తేమను అందిస్తాయి.

చలికాలంలో పెదాలు పగలకుండా..



చలికాలంలో పెదాలు పగిలిపోయి చాలా ఇబ్బంది పెడతాయి. కానీ ఒక్కసారి పెదాలు పగిలితే మాట్లాడాలన్నా, నవ్వాలన్నా, ఆహారం తినాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. పెదాలపై పొరలు ఊడుతుంటే చాలా మందిని వాటిని చేతులతో తొలగించడం, పొడిబారినప్పుడు నాలుకతో తడపడం వంటివి చేస్తుంటారు. ఇవి తాత్కాలికంగా ఉపశమనం ఇచ్చినా.. సమస్యను మరింత పెంచవచ్చు. అయితే కొన్ని సులభమైన జాగ్రత్తలు పాటిస్తే పెదవులు పగలకుండా జాగ్రత్తపడవచ్చు. సరిగ్గా నీళ్లు తాగడం చలికాలంలో చలి కారణంగా చాలామంది నీరు తాగడం నెగ్లెక్ట్ చేస్తుంటారు. దీంతో శరీరం లోపలి నుంచి డీహైడ్రేషన్‌కు గురవుతుంది. చర్మంలో తేమ తగ్గి పెదవులు పగలడానికి ఇది కూడా ఒక ప్రధాన కారణం. దీన్ని దృష్టిలో ఉంచుకుని, శీతాకాలంలో కూడా రోజూ తగినన్ని నీరు తాగడం ఎంతో ముఖ్యం. శరీరం తగినంత హైడ్రేటెడ్‌గా ఉంటే పెదవులు సహజంగానే మృదువుగా, తేమగా ఉంటాయి. నీటితో పాటు కొబ్బరి నీళ్లు, హెర్బల్ టీలు తీసుకున్నా కూడా చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది.

స్వచ్ఛమైన నెయ్యి, వెన్నతో మసాజ్

మన ఇంట్లో ఉండే ఆవు నెయ్యి పెదవుల పగుళ్లకు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. రాత్రి పడుకునే ముందు కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యిని, వెన్నను పెదవులపై రాసి తేలికగా మసాజ్ చేయాలి. నెయ్యిలోని పోషకాలు పెదవులకు లోతైన పోషణను అందించి, పొడిబారడాన్ని పూర్తిగా తగ్గిస్తాయని అధ్యయనం పేర్కొంది. రోజూ రాత్రి ఈ చిన్న చిట్కా పాటిస్తే చలికాలంలోనూ మీ పెదవులు గులాబీ పువ్వులా మృదువుగా మారుతాయి.

తేనె, నిమ్మరసం మిశ్రమం

తేనె ఒక అద్భుతమైన నేచురల్ మాయిశ్చరైజర్ అని చీవీ అధ్యయం పేర్కొంది. కొద్దిగా తేనెలో రెండు చుక్కల నిమ్మరసం కలిపి పెదవులకు రాసి పది నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

స్టాక్ మార్కెట్ Stock Market

హైదరాబాద్ ఫార్మా కంపెనీ ప్రాఫిట్స్ డబుల్

ఆల్‌టైమ్ హైకి షేరు..



భారత స్టాక్ మార్కెట్లు వారాంతంలో మంచి లాభాల్లో ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 500 పాయింట్లకుపైగా పెరి గింది. ఈ క్రమంలోనే ప్రధానంగా ఐటీ, ఫార్మా స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపిస్తోంది. ఇక్కడ హైదరాబాద్ కేంద్రం గా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ ఫార్మా కంపెనీ లారస్ ల్యాబ్స్ షేర్లు ఇవాళ భారీగా పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిల్ని తాకాయి. క్యూ 2 ఫలితాల్లో అదరగొట్టడం తో స్టాక్ రాణిస్తోంది. పూర్తి వివరాల్ని ఇప్పుడు చూద్దాం.

లారస్ ల్యాబ్స్ షేర్లు : స్టాక్ మార్కెట్లలో ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేం. ఏ స్టాక్ ఎప్పుడు పెరుగు తుందో, ఏ స్టాక్ ఎప్పుడు ఎందుకు పడుతుందో ముందుగానే అంచనా వేయలేం. కానీ కొన్ని సమయాల్లో తెలుస్తుంది. ముఖ్యంగా ఫలితాల వేళ అంచనాల్ని అందుకుంటే స్టాక్ పెరిగే అవకాశాలు ఉంటాయి. అంచనాల్ని అందుకోకుండా నిరాశ పరిస్తే స్టాక్ పతనం అయ్యే అవకాశాలు ఉంటాయి. ఇప్పుడు ఇలానే జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో ప్రముఖ ఫార్మా కంపెనీ రాణించడంతో స్టాక్ దూసుకెళ్తోంది. అదే హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వ హిస్తున్న లారస్ ల్యాబ్స్ లిమిటెడ్. ఈ స్టాక్ శుక్రవారం సెషన్‌లో భారీగా దూసుకెళ్లి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిల్ని తాకింది. కిందటి సెషన్‌లో రూ. 2244 వద్ద ముగిసిన లారస్ ల్యాబ్స్ షేరు శుక్రవారం రోజు ఆరంభంలో స్వల్ప లాభాల్లోనే రూ. 2246.60 వద్ద ఓపెన్ అయినప్పటికీ కాసేపటికే దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 6 శాతానికి పైగా పెరిగి రూ. 2,381.90 వద్ద సెషన్ గరిష్ఠాన్ని, అదే విధంగా స్టాక్ ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని నమోదు చేసింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారికి మంచి లాభాలు వస్తున్నాయి. కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా పెరిగి రూ. 1.28 లక్షల కోట్లకు చేరింది. ఈ స్టాక్ 52 వారాల కనిష్ఠ ధర చూస్తే రూ. 917.95 గా ఉంది. ఈ కనిష్ఠ ధర ఈ ఏడాది ఫిబ్రవరిలో నమోదు కాగా, అక్కడి నుంచి మళ్లీ డబుల్ కావడం విశేషం. భారీగా పెరుగుతూ వచ్చింది. గత 5 రోజుల్లోనే ఈ స్టాక్ ధర ఏకంగా 20 శాతం దూసుకెళ్లింది. నెలలో కూడా 20 శాతం రాణించింది. ఇక 6 నెలల్లో చూస్తే మల్టీ బ్యాగర్ రిటర్న్స్ ఇవ్వడం విశేషం. ఇక్కడ 115 శాతం పెరిగి పెట్టుబడిని రెట్టింపు చేసింది. ఏడాది వ్యవధిలో సుమారు 145 శాతం పెరిగింది. ఇలా ఇన్వెస్టర్లకు స్థిరంగా రిటర్న్స్ అందిస్తూ వచ్చింది.

షేర్లు ఎందుకు పెరుగుతున్నాయి?

మరి లారస్ ల్యాబ్స్ షేర్లు ఇవాళ భారీగా పెరగడానికి కారణం జులై- సెప్టెంబర్ త్రైమాసికం ఫలితాలు. అవును క్యూ2 లో అంచనాలకు మించి రాణించడంతో షేర్ల లో మంచి కొనుగోళ్ల మద్దతు కనిపిస్తోంది. సంస్థ నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన రూ. 441 కోట్లకు చేరుకుంది. ఇది వార్షికంగా 126 శాతం పెరగడం విశేషం. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో లాభం కేవలం రూ. 195 కోట్లుగానే ఉండేది.

జియో ముగిసింది.. ఇప్పుడు మరో 4ఐపీఓలు ...



జియో ఐపీఓ అయిపోయింది. ఇన్వెస్టర్లకు మంచి లిస్టింగ్ గెయిన్స్ అందించింది. ఇప్పుడు ఇన్వెస్టర్లు మిగతా ఐపీఓలు ఏమున్నాయని చూస్తున్నారు. అలాంటి వారి కోసం ప్రస్తుతం ఏమేం ఐపీఓలు ఉన్నాయి. దేంట్లో కనీస పెట్టుబడి ఎంత ఉంది, ప్రైస్ బ్యాండ్, జీఎంపీ సహా పూర్తి వివరాల్ని ఇప్పుడు మనం చూద్దాం. వీటి సబ్‌స్క్రిప్షన్ తేదీలు ఎప్పుడు, లిస్టింగ్ ఎప్పుడు అనేది కూడా తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఎక్కువగా ఐపీఓల కోసం చూస్తుంటారు. ఇవి మంచి లిస్టింగ్ గెయిన్స్ అందిస్తుంటాయి. ఇప్పుడు స్టాక్ మార్కెట్లో కొంత కాలంగా జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ ట్రెండ్ నడవగా మిగతా వాటిని ఇన్వెస్టర్లు పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు జియో ఐపీఓ సబ్‌స్క్రిప్షన్‌కు రావడం, మంచి సబ్‌స్క్రిప్షన్ లభించడం, లిస్టింగ్ కావడం, మంచి లిస్టింగ్ గెయిన్స్ నమోదు చేయడం అంతా జరిగిపోయింది. ఇప్పుడు ఇన్వెస్టర్లు ఇతర ఐపీఓలు ఏం ఉన్నాయో చూస్తున్నారు. మరి ప్రస్తుతం మెయిన్ బోర్డు ఐపీఓలు ఏమేం ఉన్నాయి. వేటిల్లో ప్రైస్ బ్యాండ్ ఎంత ఉంది, కనీస పెట్టుబడి, జీఎంపీ వివరాలు ఎలా ఉన్నాయో చూద్దాం.

బీఎల్ఎస్ పాలిమర్స్- సుమారు రూ. 255 కోట్లు సమీకరించాలన్న లక్ష్యంతో వచ్చిన ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 29తో ముగియనుంది. ఇష్యూ ప్రైస్ బ్యాండ్ రూ. 142- 150 గా ఉండగా, ఒక్కో లాట్ కింద 100 షేర్లను కొనుగోలు చేయొచ్చు. అప్పర్ ప్రైస్ బ్యాండ్‌పై కనీస పెట్టుబడి రూ. 15 వేలుగా ఉంది. అక్టోబర్ 30న అలాట్‌మెంట్, నవంబర్ 3న లిస్టింగ్ ఉండనుంది. ప్రస్తుతం గ్రే మార్కెట్లో జీఎంపీ రూ. 51 గా చూయిస్తోంది. ఇది దాదాపు 34 శాతం ప్రీమియం. ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీస్- ఇది సుమారు రూ. 668 కోట్ల మేర నిధులు సమీకరించాలన్న లక్ష్యంతో వస్తోంది. అక్టోబర్ 29తో సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. ఇక్కడ ప్రైస్ బ్యాండ్ రూ. 313- 330 గా ఉండగా, ఒక్కో లాట్ కింద 45 షేర్లుగా నిర్ణయించారు. అప్పర్ ప్రైస్ బ్యాండ్ కింద కనీస పెట్టుబడి రూ. 14850 గా ఉంది. ఈ ఐపీఓ జీఎంపీ ప్రస్తుతం రూ. 12 గానే చూయిస్తుంది. ఇది దాదాపు 3 శాతం ప్రీమియానికి సమానం. నవంబర్ 3న లిస్టింగ్ కానుంది. ఫైన్ జువెల్స్- ఈ జువెల్లరీ కంపెనీ రూ. 275 కోట్ల నిధులు సేకరించేందుకు ఐపీఓకు వస్తోంది. ప్రైస్ బ్యాండ్ రూ. 153- 162 గా ఉంది. లాట్ సైజ్ 91 షేర్లుగా ఉండగా, కనీస పెట్టుబడి రూ. 14742 గా ఉంది. దీని జీఎంపీ కాస్త మెరుగ్గానే ఉంది. ప్రస్తుతం ఒక్కో షేరుపై రూ. 15 చొప్పున చూయిస్తుండగా ఇది దాదాపు 9 శాతం ప్రీమియానికి సమానం. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 30న ముగుస్తుండగా, నవంబర్ 4న ఎక్స్చేంజీల్లో లిస్టింగ్ కానుంది. బాంబే కోటెడ్ అండ్ స్పెషల్ స్టీల్స్- ఇది సుమారు రూ. 183 కోట్ల నిధులు సమీకరించాలని చూస్తోంది. ప్రైస్ బ్యాండ్ రూ. 78- 82 మధ్య ఉండగా ఒక్కో లాట్ కింద 182 షేర్లు వస్తాయి. అప్పర్ ప్రైస్ బ్యాండ్ కింద కనీస పెట్టుబడి ఇక్కడ రూ. 14924 గా ఉంది. నవంబర్ 2న సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. నవంబర్ 5న ఎక్స్చేంజీల్లో లిస్టింగ్ కానుంది.

దీని జీఎంపీ ప్రస్తుతం షేరుపై రూ. 9 గా ఉంది. ఇది 11 శాతం వరకు ప్రీమియాన్ని చూయిస్తోంది. జియో ఐపీఓ బంపర్ లిస్టింగ్ గెయిన్స్.. ఒక్క రిటైల్ లాట్‌తో ఏడాదంతా రీఛార్జ్ ఉచితం అయినట్లే.. ఇది గమనించారా? ఇక్కడ అన్నింటికంటే ప్రస్తుతానికి బీఎల్ఎస్ పాలిమర్స్ ఐపీఓ మంచి లిస్టింగ్ గెయిన్స్ అందించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రస్తుత అంచనాలు సూచిస్తున్నాయి. అయితే జీఎంపీ అనేది అధికారిక ప్రాఫిట్‌ను సూచించదు. ఇది ఒక అంచనా అని గమనించాలి. సబ్‌స్క్రిప్షన్ ముగిసినప్పటి నుంచి లిస్టింగ్ వరకు కూడా జీఎంపీ హెచ్చుతగ్గులకు గురికావొచ్చు. జీఎంపీకి అటుఇటుగా కూడా లిస్టవచ్చు. అప్పటి మార్కెట్ పరిస్థితులు కూడా స్టాక్ లిస్టింగ్‌పై ప్రభావం చూపిస్తుంటాయని ఇన్వెస్టర్లు గమనించాలి.

విజిలెన్స్ అవగాహనలో భాగంగా నాబార్డ్ వాకథాన్



హైదరాబాద్ బ్యూరో, (సింగిడి):

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో వాకథాన్ నిర్వహించారు. 'సమృద్ధికి సత్ప్రవర్తన' థీమ్‌తో చేపట్టిన ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొని నిజాయితీ, పారదర్శకత, అవినీతి రహిత సమాజ నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రతిజ్ఞలు, క్విజ్, నినాదాల రచన పోటీలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాబార్డ్ తెలిపింది.



బంగారం 3.5 శాతం, వెండి 14 శాతం పతనం

పసిడి ధరలు తగ్గేందుకు కారణాలేంటి?

ఈ పండుగల వేళ బంగారం, వెండి కొనుగోలుదారులకు భారీ ఊరట లభిస్తోంది. ఈ అక్టోబర్ నెలలో ఇప్పటి వరకు చూసుకుంటే బంగారం ధర 3.5 శాతం మేర పడిపోగా వెండి ధర ఏకంగా 14 శాతం మేర పతనమైంది. దసరా, దీపావళి పండుగల సమయంలో ధరలు దిగిరావడం మంచి పరిణామమే. అయితే, ఇప్పుడు ధరలు పడిపోయేందుకు గల కారణాలేంటి? అనే విషయాలను ఈ కథనంలో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. సాధారణంగా దసరా, ధనత్రయోదశి, దీపావళి వంటి పండుగల వేళ బంగారు ఆభరణాల కొనుగోళ్లు జోరందుకుని పసిడి, వెండి ధరలు పెరగడం ఆనవాయితీ. అయితే, 2026, అక్టోబర్ నెలలో మాత్రం అందుకు భిన్నంగా జరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఒక్క నెలలోనే గ్లోబల్ మార్కెట్లో బంగారం ధర ఏకంగా 3.5 శాతం మేర తగ్గగా, వెండి ధర గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు 14 శాతం మేర పడిపోయింది. పండుగల డిమాండ్ ఉన్నప్పటికీ పసిడి, వెండి ధరలు ఈ స్థాయిలో పతనమవడానికి గల కారణాలు ఏంటి? ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. గ్లోబల్ మార్కెట్లో శుక్రవారం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 0.2 శాతం మేర తగ్గి 3990 డాలర్ల స్థాయికి దిగివచ్చింది.

నవంబర్ 2 న జమ్మికుంటకు “చాగంటి”

కోటేశ్వరరావు ప్రవచనాలకు భారీగా ఏర్పాట్లు

అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక సౌకర్యాలు..



జమ్మికుంట, అక్టోబర్ 30 (సింగిడి): జమ్మికుంట పట్టణంలోని స్థానిక బొమ్మలగుడి ఆవరణలో నవంబర్ 2వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండటంతో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమ ప్రాంగణంలో భారీగేట్లు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రవచనాలకు హాజరయ్యే వారి వాహనాల పార్కింగ్ కోసం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని కేటాయించారు. భక్తులు ముందుగానే కార్యక్రమ ప్రాంగణానికి చేరుకుని తమకు కేటాయించిన సీట్లలో కూర్చోవాలని నిర్వాహకులు సూచించారు. ప్రవచనాలు ప్రారంభమైన తర్వాత అంతరాయం కలగకుండా క్రమశిక్షణ పాటిస్తూ నిర్వాహకులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమంలో పాల్గొనాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ (దిలీప్), 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు కోరారు.

లక్ష సాధనకు ఉత్పత్తి వేగం పెంచాలి

జీఎం శ్రీనివాస్



ముంచిర్యాల, అక్టోబరు 30 (సింగిడి): సింగరేణి నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలంటే క్షేత్రస్థాయిలో ఉత్పత్తి వేగం పెరగాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు వెలికితీతకు అనుగుణంగా ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపు జరగాలని సమన్వయంతో పనిచేస్తేనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోగలమని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (ఎస్ఆర్పీ ఓసీపీ) పనిప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో ఉత్పత్తి పురోగతి, ఓబీ తొలగింపు, రక్షణ చర్యలపై సమీక్షించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంస్థ ఏరియాకు కేటాయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించేందుకు అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. శ్రీరాంపూర్ ఓసీపీనుంచి ప్రతిరోజూ 12 వేల టన్నుల బొగ్గు వెలికితీస్తేనే ఏరియా నిర్దేశిత లక్ష్య సాధనకు దోహదపడుతుందని జీఎం స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా ముందస్తు ప్రణాళికతో ఓబీ తొలగింపు చేపట్టాలని ప్రైవేటు ఓబీ కాంట్రాక్టు ప్రతినిధులను ఆదేశించారు. ఉత్పత్తికి అవసరమైన బొగ్గు పొరలు అందుబాటులో ఉండేలా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. దేశవ్యాప్తంగా బొగ్గుకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని నవంబరు 1 నుంచి రోజుకు ఐదు రేకుల బొగ్గు డిస్పాచ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్పత్తి పెంపుతో పాటు రవాణా, డిస్పాచ్ ప్రక్రియలోనూ సమన్వయం అవసరమన్నారు. ఏరియా లక్ష్య సాధనలో శ్రీరాంపూర్ ఓసీపీ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికుల భద్రతను విస్మరించరాదని స్పష్టం చేశారు. నిరంతర ఉత్పత్తితో పాటు ప్రమాదరహిత పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో రక్షణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని అధికారులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘుకుమార్, ప్రాజెక్టు అధికారి సీహెచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఐ. శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజినీర్ నాగరాజు, సర్వేయర్ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): పానగల్ మండలంలోని జమ్మాపూర్, బండపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనుల పురోగతిని పరిశీలించి సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. రీసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భూముల హద్దులను కచ్చితంగా గుర్తించి సర్వే వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని, రీసర్వే పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సర్వేయర్లకు సూచించారు. మండల తహసీల్దార్, సర్వేయర్ లు తదితరులు ఉన్నారు.



స్వచ్ఛత మన బాధ్యత.. శ్రమదానం మన కర్తవ్యం

కలెక్టర్, ఎస్పీ



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్టోబర్ 30 (సింగిడి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని చెరువు కట్టపైన శుక్రవారంనాడు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ పాల్గొని స్వయంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ చెరువు కట్టపైన పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు కృషి చేశారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత బాధ్యత, సామాజిక సేవ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేవలం పోలీసు సేవలకే పరిమితం కాకుండా, సమాజహితం, ప్రజా సంక్షేమం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ డిఎస్పీలు రవీందర్, శ్రీనివాస్ నాయుడు, సురేష్, సీఐలు హనుమంత్ నాయక్, సత్యనారాయణ వెంకటేశ్వర్లు, చంద్రబాబు,ఆర్ఐ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రూరల్ ఎస్ఎచ్ఓ అనిల్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి, గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్తి మరియు హైదరాబాద్ డిఫెన్స్ విద్యార్థులు, డైలీవాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి..

నిత్యావసర సరుకుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

30 నుంచి 45 రోజుల సరిపడా నిల్వలు ఉంచుకోవాలి..

కృత్రిమ ధరల పెంపు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు

ప్రజలు ఆందోళన చెందవద్దు.. అవసరానికి మించి సరుకులు కొనుగోలు చేయొద్దు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, అక్టోబర్ 30: (సింగిడి): ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో నిత్యావసర సరుకుల సరఫరాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలకు సిద్ధమైంది. జిల్లాలో నిత్యావసర సరుకుల లభ్యత, పప్పుధాన్యాల నిల్వలు, మార్కెట్‌లో ప్రస్తుత ధరలు, భవిష్యత్తులో సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులు, వ్యాపారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో నిత్యావసర సరుకుల సరఫరా, నిల్వలు, ధరల విషయంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు బియ్యం, పప్పులు, వంట నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా పౌరసరఫరాలు, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్కెట్‌లో సరుకుల డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు కనీసం 30 నుంచి 45 రోజుల పాటు సరిపడా నిత్యావసర సరుకుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సరుకుల సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా వ్యాపారులు ముందస్తు ప్రణాళికతో కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనూ నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు.

అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు

మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర సరుకుల ధరలను ఇష్టానుసారంగా పెంచడం, అధిక లాభాల కోసం సరుకులను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినియోగదారులకు న్యాయమైన ధరలకు సరుకులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

మార్కెట్లలో నిరంతర తనిఖీలు నిర్వహించాలి

జిల్లాలోని ప్రధాన మార్కెట్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపార సంస్థల్లో అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వ్యాపారుల వద్ద ఉన్న సరుకుల నిల్వల వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు, విక్రయ బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. సరుకుల నిల్వలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సేకరిస్తూ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా, ధరల హెచ్చుతగ్గులను గమనించాలని ఆదేశించారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు లేదా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో నిత్యావసర సరుకుల ధరలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ధరల పెరుగుదలకు గల కారణాలను విశ్లేషిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సరుకుల సరఫరాలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

ప్రజలు ఆందోళన చెందవద్దు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర సరుకుల కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ భరోసా ఇచ్చారు. మార్కెట్‌లో సరుకుల సరఫరా, నిల్వలు, ధరల నియంత్రణపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజలు అనవసరంగా భయపడి అవసరానికి మించి సరుకులను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించారు. ప్రజలకు నిత్యావసర సరుకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు. వ్యాపారులు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ సరుకుల సరఫరాకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



● మంత్రి శ్రీధర్ బాబు



భూపాలపల్లి, అక్టోబర్ 30 (సింగిడి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామంలో 2. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా, సాగు నీటి సదుపాయాల కల్పనతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న అని తెలిపారు. గత రెండున్నర ఏళ్లలో ఉపముఖ్యమంత్రి చొరవతో జిల్లాలో 12 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్తు పరంగా రైతులు ఎట్లాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వ అవసరమైన చర్యలు చేపడుతుందని మంత్రి తెలిపారు. భూగర్భ జలాల ఆధారంగా వ్యవసాయం చేసే రైతులకు బోర్లు, మోటార్ల ద్వారా సాగు చేసేందుకు విద్యుత్ సదుపాయాలను మెరుగుపరుస్తూ అండగా నిలుస్తామని వివరించారు. గోదావరి నది జలాలను, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులలో రైతులకు చేరువ చేసేందుకు డిబిఎం -38 ద్వారా నీటిని అందించే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడుతున్న వాతావరణం మార్పులు, ప్రకృతి వైపరీత్యాలలో దృష్టిలో ఉంచుకొని రైతులకు నీటి వసతులు కల్పించడంతోపాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చేలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా, పేదలకు న్యాయమైన సన్నబియ్యం పంపిణీ మహిళలకు బస్సు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

విద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి : ఎమ్మెల్యే గండ్ర

సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు రంగానికి ప్రాధాన్యత నిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని సుమారు 14 వేల మెగావాట్ల నుంచి 21 వేల మెగావాట్లకు పెంచిందని తెలిపారు. రైతులకు సాగు అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్తు అందించడంతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

విద్యుత్ పొదుపులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. నూతన విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభంతో ఐదు గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవడంతోపాటు విద్యుత్తు వృధాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవసరం లేనప్పుడు విద్యుత్ పరికరాలను ఆపివేయాలని, విద్యుత్తును విచక్షణతో, పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీసీఎల్ డైరెక్టర్ మోహన్ రావు, జిల్లా ఎస్పీ నిరిశెట్టి సంకీర్త్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, సర్పంచ్ భగవాన్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ భవన నిర్మాణ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30(సింగిడి): జిల్లా పరిధిలోని పరిగి పట్టణంలో రూ.8 కోట్ల అంచనా వ్యయంతో అధునాతన సౌకర్యాలతో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణ పనులను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి పట్టణంలో రూ.8 కోట్లతో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిపాలన సజావుగా సాగాలంటే అన్ని శాఖలకు అవసరమైన సౌకర్యాలు, వసతులతో కూడిన ఆధునిక పరిపాలనా భవనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.



అర్హులైన గ్రాడ్యుయేట్స్ పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలి

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ ఉపేందర్

పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఓట్ల నమోదుకు శిబిరం ఏర్పాటు



మల్కాజిగిరి, అక్టోబర్ 30(సింగిడి నినాదం): మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో జరగబోయే హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కు సంబంధించి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ గ్రాడ్యుయేట్స్ కొరకు మల్కాజిగిరి లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ శుక్రవారం సుమారుగా 11 మందికి పైగా ఓటు నమోదు చేసుకున్నారని, నంబర్ 6 వరకు టైం ఉన్నది కావున అర్హులైన గ్రాడ్యుయేట్స్ ప్రతి ఒక్కరు పట్టబద్రుల ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం సతీష్, శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

అసోసియేషన్ విజ్ఞప్తికి స్పందించిన మున్సిపల్ అధికారులు

ఆదర్శనగర్ కాలనీలో పిచ్చి మొక్కలు, చెట్ల తొలగింపు

కమిషనర్ నిరంజన్ చొరవతో పారిశుధ్య పనులు.. కాలనీవాసులకు ఊరట



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 30 (సింగిడి): వనపర్తి మున్సిపల్ అధికారులు చిట్యాల రోడ్డులోని డబుల్ బెడ్రూం ఆదర్శ నగర్ కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టి ప్రజలకు ఊరట కల్పించారు. కాలనీలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లతో పాటు చెత్తాచెదారాన్ని శుక్రవారం మున్సిపాలిటీ జెసిబీ సహాయంతో తొలగించారు. కాలనీలోని బ్లాకుల మధ్య పిచ్చి మొక్కలు, చెట్లు విపరీతంగా పెరగడంతో పాములు, తేళ్లు సంచరిస్తున్నాయని, దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని కాలనీ అసోసియేషన్ సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ నిరంజన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యను సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం కాలనీకి జెసిబీని పంపించి పారిశుధ్య పనులు చేపట్టారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు దగ్గరుండి బ్లాకుల మధ్య ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడంతో పాటు చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించారు. ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్, సంబంధిత సిబ్బంది చొరవపై కాలనీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తులకు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం మున్సిపల్ అధికారుల బాధ్యతాయుతమైన పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోందని, ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ తరపున కమిషనర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 31-10-2026

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నారాయణ స్కూల్ కృషి చేస్తుంది

నారాయణ స్కూల్‌లో ఘనంగా ఎన్ పీఎల్ 2026-27 ప్రారంభం



నిజామాబాద్‌ప్రతినిధి, (సింగిడి): నారాయణ విద్యాసంస్థలు విద్యకు మాత్రమే పరిమితం కాకుండా క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని డీజీఎం వెంకటరమణరెడ్డి ప్రారంభించగా ఏజీఎం సూర్యవంశీ శివాజీ పటేల్ లు అన్నారు. బుధవారం నగరంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ స్కూల్ లో నారాయణ ప్రీమియర్ లీగ్ 2026-27 క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా డీజీఎం వెంకటరమణరెడ్డి ప్రారం భించగా ఏజీఎం సూర్యవంశీ శివాజీ పటేల్, పాఠశాల ప్రిన్సి పాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అగ్ని, వాయు, త్రిశూల్, పృథ్వి అనే నాలుగు హౌస్‌లుగా విభజించారు. ఎన్ పీఎల్ లో భాగంగా ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,జట్టుగా పనిచేసే తత్వం, ఆత్మవిశ్వాసం క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు. విద్యతో విజ్ఞానం, క్రీడలతో వికాసం, నారాయణతో సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు.

కరాటే పోటీల్లో ముల్కనూరు విద్యార్థినికి గోల్డ్ మెడల్

రాష్ట్రస్థాయి పోటీలకు గొల్లెన శ్రీనిధి ఎంపిక..



భీమదేవరపల్లి (సింగిడి): ఎస్‌జీఎఫ్‌ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ముల్కనూరుకు చెందిన విద్యార్థిని గొల్లెన శ్రీనిధి ప్రతిభ చాటింది. అక్టోబర్ 27న నర్సంపేటలో నిర్వహించిన ఈ పోటీల్లో హనుమకొండ జిల్లా తరపున అండర్-17, 45 కేజీల విభాగంలో పాల్గొన్న శ్రీనిధి ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ విజయంతో నవంబర్‌లో జరగనున్న ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీనిధి బంగారు పతకం సాధించడం పట్ల గ్రాండ్ మాస్టర్ సిరిగిరి తిరుపతి, కోచ్ సిరిగిరి సాంబశివ హర్షం వ్యక్తం చేశారు. శ్రీనిధి క్రీడా ప్రతిభను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ముల్కనూరు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రెహమాన్‌తో పాటు అధ్యాపక బృందం శ్రీనిధిని, కోచ్ సిరిగిరి సాంబశివను అభినందించారు. శ్రీనిధి సాధించిన విజయంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలం...
బీజేపీలో చేరిన బి.ఆర్.ఎస్. కార్యకర్తలు...

ఆర్మూర్, (సింగిడి): రైతులను ఆదుకోవడంతో పాటు, ప్రజలకు సాగునీరు, తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని బాల్కొండ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి నాయకులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్, ఏలేటి మల్లికార్జున్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోనిమోతే గంగపుత్ర సంఘం భవనంలో బీజేపీ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాల్కొండ బిజెపి నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జునరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందనే అంశాన్ని ప్రస్తావిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను భయాందోళనలకు, మోసాలకు పాల్పడుతూ, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ, సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం రైతులను తప్పు దోవ పట్టిస్తూ గురిచేస్తోందని, ఎన్నికల సమయంలో



ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు, సమన్వయంతో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర సమస్యలను వివరించాలని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. బాల్కొండ నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సం దర్భంగా బీజేపీ ఓ.బీ.సీ.మోర్చా వేల్పూర్ మండల అధ్యక్షుడిగా నియమితులైన కా నూరు మహేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వేల్పూర్ మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్, మోతే సర్పంచ్ డొల్ల రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాను, ఉపాధ్యక్షుడు జల ప్రవీణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కిసాన్ మోర్చా నాయకుడు పెద్దన్న, తీగల మోహన్, బద్దం రాజారెడ్డి, మొండి రవి, రమేష్ తదితర బీజేపీ నాయకులు,బూత్ నాయకులు,కార్యకర్తలు,పలువురు పాల్గొన్నారు.

నల్లబెల్లికి కరువు జాబితాలో చోటేది?

51 శాతం వర్షపాతం లోటున్నా గుర్తించరా?

నల్లబెల్లి,(సింగిడి): మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ కరువు మండలాల జాబితాలో నల్లబెల్లికి చోటు కల్పించకపోవడంపై సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించే విష యంలో స్థానిక ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పరికి కోర్నేలు అధ్యక్షతన నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు.మండలంలో సాధారణంగా 1,037.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండ గా.. ఈ ఏడాది 511.3 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైందని తెలిపారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 51 శాతం లోటు ఉన్నా కరువు మండలాల జాబితాలో నల్లబెల్లిని చేర్చకపో వడానికి కారణమేంటని ప్రశ్నించారు. 38 శాతం వర్షపాతం లోటున్న మండలాలను కరువు ప్రాంతాలుగా గుర్తించిన ప్పుడు.. అంతకంటే ఎక్కువ వర్షాభావం ఉన్న నల్లబెల్లిని ఎందుకు విస్మరించారని నిలదీశారు.

రైతులకు నష్టం జరగకుండా చూడాలి.

మండలంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ఎమ్మెల్యే, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించాల్సి ఉందన్నారు. కరువు మండలాల జాబితా రూపొందించే సమయంలో అన్ని పక్షాల అభిప్రా యాలు తీసుకుని శాస్త్రీయంగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అక్టోబరు 31న కేంద్ర ప్రభుత్వానికి జాబితా పంపించేలోపు నల్లబెల్లితో పాటు జిల్లాలోని ఇతర మండలాల్లోనూ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి అర్హత ఉన్న ప్రాంతాలను చేర్చాలని డిమాండ్ చేశారు. నల్లబెల్లిని కరువు మండలంగా,ప్రకటించకపోతే రైతులు ప్రభుత్వాల నుంచి అందే కరువు సహాయక చర్యలను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పంట రుణాల వసూళ్లలో బ్యాంకుల ఒత్తిడి పెరగడంతో పాటు రుణాల రీషెడ్యూల్ వంటి అంశాల్లోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే,



అధికార యంత్రాంగం స్పందించి శాస్త్రీయమైన నివేదికను ప్రభుత్వానికి అందించి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి చీకటి ప్రకాష్, రైతు సంఘం మండల కార్యదర్శి మామిండ్ల పెద్ద ఐలయ్య, కడియాల క్రాంతికుమార్, మాజీ ఎంపీటీసీ వైనాల వీరాస్వామి, బూస కుమారస్వామి, పాండవుల రాంబాబు, బూస లక్ష్మణమూర్తి, తాడెం చంద్రమోహన్, వెంకతాళ్ల రవి, రాధారపు నరేష్, దిండు బాబు, నాగెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యమే రైతుకు బలం..

సుస్థిర వ్యవసాయమే లక్ష్యం

జంగంపల్లిలో 'ఖేత్ బచావో అభియాన్' ద్వారా రైతులకు అవగాహన



బిక్కనూర్, (సింగిడి): బిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో రైతులకు నేల ఆరోగ్యం, సమతుల్య ఎరువుల వినియోగం, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హొన్నప్పగౌడ నేల పరీక్షల ప్రాముఖ్యత, విత్తన శుద్ధి, సమగ్ర సస్యరక్షణ, పురుగుమందుల సురక్షిత వినియోగంపై వివరించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులు వాడటం వల్ల సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించారు.మండల వ్యవసాయ అధికారి నాగ రాజు మాట్లాడుతూ, సమగ్ర పోషక యాజమాన్యం, పంట మార్పిడి, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు సుస్థిర వ్యవసాయానికి దోహద పడతాయని తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్, సొసైటీ చైర్మన్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

112 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు..
12 మందికి దృష్టిలోపం గుర్తింపు

తొర్రూరు, (సింగిడి): లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరుఆధ్వర్యంలో పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకుఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు క్లబ్ అధ్యక్షుడు నాళ్ల కృష్ణమూర్తి అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 112 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా,వారిలో 12 మందికి దృష్టిలోపం ఉన్నట్లు హనుమకొండ లయన్స్ ఐ హాస్పిటల్‌కుచెందిన నేత్ర వైద్య సహాయకుడు లయన్ మహేష్ గుర్తించారు. దృష్టిలోపం ఉన్నవిద్యార్థులకు తగిన సూచనలు అందించి, అవసరమైన వారు కంటి



అద్దాలుతీసుకోవాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపుపై అవగాహన కల్పించడంతో పాటు,చిన్న వయసులోనే దృష్టి సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకునేలాచేయడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ డాక్టర్ రామ్ నర్సయ్య, లిటిల్ ఫ్లవర్



పాఠశాలయాజమాన్యం తరపున ముఖ్య అతిథి లయన్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్యదర్శిముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి పోతుల వెంకటేశ్వర్ రెడ్డి,కోశాధికారి రమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు. ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఉప్పూర్‌లో విషాదం...

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి...



ఆర్మూర్, (సింగిడి): బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలం ఉప్పూర్ గ్రామంలో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన తూర్పాటి రాజన్న (75) అక్కడికక్కడే మృతి చెందారు. ఉపాధి హామీ పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పాటి రాజన్న తన టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై ఇంటికి వస్తుండగా, గ్రామంలోని యాదవ సంఘం వద్దకు చేరుకున్నారు. అదే సమ యంలో ఉప్పూర్ నుంచి ఏర్గట్ల వైపు వెళ్తున్న టాటా ఇంట్రా వాహనం ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజన్న తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యారు. టాటా ఇంట్రా వాహనాన్ని భీంగల్‌కు చెందిన షేక్ ఆవేష్ (25) నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు మృతుడి భార్య తూర్పాటి భగీర్త ఫిర్యాదులో పేర్కొన్నారు అని ఎస్.ఐ.తెలి పారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కమ్మర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై కమ్మర్‌పల్లి మండల ఎస్సై, సి. హెచ్. సతీష్, కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

ప్రజా సమస్యల ముసుగులో వ్యక్తిగత ప్రయోజనాలా?

వ్యక్తిగత కక్షలకు వేదికలుగా గ్రామసభలు..?
పని చేసే అధికారులకు ఇబ్బంది పెట్టొద్దు

బిక్కనూర్,(సింగిడి): ప్రజల సమస్యలు, సలహాలు స్వీకరించి పరిష్కారాలు చూపేందుకు నిర్వహించే ప్రజావాణి, గ్రామసభ వంటి కార్యక్రమాలు కొందరు స్వార్థ పరులకు వేదికలుగా మలుచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.వ్యాపారస్తులు డబ్బులు ఇవ్వలేదనో, అధికారులు, పాలకులు తమకు అనుకూలంగా నడుచుకోలేదనో వ్యక్తిగత కక్షలతో బహిరంగ వేదికలపై గందరగోళం సృష్టిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో నిజమైన సమస్యలతో వచ్చే ప్రజలకు సమయం దొరకక, అధికారుల, ప్రజాప్రతినిధుల విలువైన సమయం కూడా వృథా అవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం కొందరు స్వార్థపరులు చేస్తుండటంతో ప్రజలు అధికారులు ఇబ్బంది పడవలసి వస్తుందని వాపోయారు.ప్రశ్నించడం ప్రజల హక్కు.. కానీ ఆ హక్కు పేరుతో ప్రజా కార్యక్రమాల అసలు లక్ష్యాన్ని దెబ్బతీయడం సరికాదు, ప్రజా వేదికలు వ్యక్తిగత పంతాలకు కాదు.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగ పడాలి. అప్పుడే వాటి అసలు లక్ష్యం నెరవేరు తుంది అని పలువురు అభిప్రాయప డుతున్నా రు.తాగునీరు, రహదారులు, డ్రైనేజీ లు, వీధి దీపాలు, పింఛన్లు, రేషన్, ప్రభుత్వ పథకాల సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూ స్తున్నారు. ఇలాంటి సమయంలో వ్యక్తిగత



వివాదాలకు ప్రాధాన్యమిస్తే అసలు సమస్యలు వెనుకబడిపోతాయనే వాదనలు వినిపిస్తు న్నాయి. ఒకరి వ్యక్తిగత వివాదం కారణంగా ఇతర ప్రజల సమస్యలు పక్కక దారి పట్టే అవకా శం వుంటుందని, గ్రామ సభలను వేదికలుగా చేసుకునే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం లేకపోలేదు. గ్రామసభల్లో సమస్యలు పక్కదారి పట్టించే వారిపై నిఘా అవసరం అని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేద కుటుంబానికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత

దహన సంస్కారాల కోసం రూ.14 వేల సాయం అందజేత

ములుగు ప్రతినిధి, (సింగిడి): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అండగానిలిచింది. మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని మాలవాడకు చెందిన జెట్టిసుమిత్ర (భర్త కుమారస్వామి, లేటు) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆమె దహన సంస్కారాలు నిర్వహించేందుకు కూడా ఆర్థికఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో బాధిత కుటుంబ సభ్యులు జ్వాలా చారిటబుల్‌ట్రస్ట్‌ను సహాయం కోరారు.వారి పరిస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ఆదేశాల మేరకుట్రస్ట్ సభ్యులు సామాజిక మాధ్యమం వాట్సాప్ ద్వారా దాతలకు విజ్ఞప్తిచేశారు. స్పందించిన పలువురు దాతలు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించడంతోమొత్తం రూ. 14,000 సమకూరాయి. ఈ మొత్తాన్ని ట్రస్ట్ సభ్యులు బాధితకుటుంబానికి అందజేసి దహన సంస్కారాల నిర్వహణకు అండగా నిలిచారు.ఆపదలో ఉన్న పేద కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం అందించిన దాతలకు,జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలి నరేష్, గంగుల చంటి, నిమ్మల నరేష్, మావిల్ల నాగరాజు,కర్రి లక్ష్మయ్య, తోగరి సురేష్, తోగరి ఆనంద్, తోగరి అరుణ్, సాధనపల్లిసాంబయ్య, జెట్టి రవి, గద్దల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 6న కామ్రేడ్ పోట్ల రామనర్సయ్య 50వ వర్ధంతి సభలు

వర్ధంతి సభలను ఘనంగా నిర్వహిస్తాం: సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి పల్లెబోయిన స్వామి

ములుగు ప్రతినిధి, (సింగిడి): విప్లవోద్యమ నేత కామ్రేడ్ పోట్ల రామనర్స య్య 50వ వర్ధంతి సభలను నవంబర్ 6న ఘనంగా నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎంఎల్) ములుగు జిల్లా కార్యదర్శి పల్లెబోయిన స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి ఆంధ్రప్రదేశ్ పాలకులు చేపట్టిన విప్లవకారుల హత్యాకాండలో భాగంగా కామ్రేడ్ రామనర్సయ్యను హైదరాబాద్‌లో పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి చిలకలగూడలో కాల్చి చంపారని గుర్తు చేశారు. మరణించే నాటికి ఆయన సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్రస్థాయి కార్యకలాపాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు.ప్రస్తుత దేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో పాలకవర్గ విధానాల కారణంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని స్వామి అన్నారు. అమరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు విద్యా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, అమరుల త్యాగాల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజా విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేస్తూ, పీడిత ప్రజల హక్కుల సాధనతో పాటు నూతన ప్రజాతంత్ర వ్యవస్థ కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.నవంబర్ 6న నిర్వహించనున్న వర్ధంతి సభలకు జిల్లాలోని ప్రజలు, రైతులు, కార్మికులు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పల్లెబోయిన స్వామి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) సీపీఐ(ఎంఎల్), జనశక్తి/క్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

స్ట్రోక్‌లో ఆలస్యం చేస్తే శాశ్వత వైకల్యం

సకాలంలో చికిత్సతో కోలుకునే అవకాశం
మెడికవర్ హాస్పిటల్ న్యూరో ఫిజిషియన్ డా.మోసిన్

నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): మెదడుకు రక్త సరఫరాలో అంతరాయం ఏర్పడినా,మెదడులో రక్తస్రావం జరిగినా ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చ రిస్తున్నారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడం అత్యంత కీలకమని, చికిత్సలో ఆలస్యం మెదడుకు తీవ్రమైన నష్టం కలిగించి శాశ్వత పక్షవాతానికి దారితీయవచ్చని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు న్యూరో ఫిజిషియన్ డా.మోసిన్ సూచించారు. భారత్‌లో ప్రతి సంవత్సరం లక్షలాది మంది స్ట్రోక్ బారిన పడుతున్నారు. ముఖం ఒకవైపు వాలిపోవడం,చేయి లేదా కాలు అకస్మాత్తుగా బలహీనపడటం, మాట తడబడటం, చూపులో మార్పులు రావడం వంటి లక్షణాలను సాధారణ నీరసంగా భావించి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో లక్షణాలు కనిపించినా ఉదయం వరకు వేచి చూడకుండా తక్షణమే వైద్య సహాయం పొందాలన్నారు. గోల్డెన్ ఆవర్ ను కోల్పోవద్దని, రక్తనాళంలో రక్తం గడ్డకట్టడం వల్ల వచ్చే ఇస్కీమిక్ స్ట్రోక్‌లో, అర్హులైన రోగులకు నిర్దిష్ట సమయంలో థ్రాంబోలైటిక్ చికిత్స అందించడం ద్వారా రక్తప్రసరణను పునరుద్ధరించే అవకాశం ఉంటుందన్నారు. కొందరికి రక్తనాళంలో గడ్డను తొలగించే ప్రత్యేక చికిత్స కూడా అవసరమవుతుందని, అయితే ఏ చికిత్స అందించాలనేది బ్రెయిన్ స్కాన్, లక్షణాలు ప్రారంభమైన సమయం, రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యులు నిర్ణయిస్తారన్నారు.బీపీ, షుగర్ ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, అధిక మద్యపానం, కొన్ని గుండె సంబంధిత సమస్యలు స్ట్రోక్ ముప్పును పెంచుతా యన్నారు. వీటిని నియంత్రించడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడటం ద్వారా ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. చికిత్సతో పాటు పునరావాసం కూడా ముఖ్యమని స్ట్రోక్ వచ్చిన తర్వాత ప్రాణాలను కాపాడటంతో పాటు రోగి తిరిగి సాధారణ జీవితం గడిపేలా చేయడం కూడా ముఖ్యమేనన్నారు. ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, అవసరమైన స్పీచ్ థెరపీతో రోగి కదలికలు, మాట, రోజువారీ పనులు



చేసుకునే సామర్థ్యం మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో స్ట్రోక్ రోగులకు వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్య చికిత్స, తదుపరి సంరక్షణ, పునరావాస సేవలు అందిస్తున్నారు. స్ట్రోక్ విషయంలో ప్రతి నిమిషం విలువైనదని,లక్షణాలను గుర్తించిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడమే వైకల్య తీవ్రతను తగ్గించడంలో కీలకమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

జానపద నృత్య పోటీలను విజయవంతం చేయండి

మండల విద్యాధికారిణి శ్రీదేవి

కాటారం, (సింగిడి): మండల స్థాయి జానపద నృత్య పోటీలను విజయవంతం చేయాలని మండల విద్యాధికారిణి శ్రీదేవి కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటలకు జానపద నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర శిక్షా, పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్ (పీఈసీ), ఎస్-సీఈఆర్‌టీ 2026-27 విద్యా సంవత్సరంలో 8, 9వ తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విజేతలు ఈ నెల 30న భూపాలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను సకాలంలో పోటీలకు పంపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు

మహాదేవపూర్ (సింగిడి): స్వయం ఉపాధి పథకాలను మహిళలుసద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు అన్నారు. బుధవారం మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలోపౌల్ట్రీ మదర్ యూనిట్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను మహిళలుఅందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. 2000 ల సోనాలి రకానికి చెందిననాటు కోడి పిల్లలను సభ్యురాలు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షురాలు విజయ, ఏపీఎంరాజయ్య, సీస

పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం :డీఎస్పీ



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సైకిల్ ర్యాలీ

తొర్రూరు, (సింగిడి): విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరుడివిజన్ పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తొర్రూరుసబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహిం చారు.
పోలీస్అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, సమాజ రక్షణ కోసం వారుచేసిన సేవలను గుర్తుచేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన



పోలీస్అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగాపనిచేసే క్రమంలో అనేక మంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండావిధులు నిర్వర్తించారని తెలిపారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూగుర్తుంచుకోవాలని, పోలీస్ శాఖ అందిస్తున్న సేవలపై ప్రజల్లో అవగాహనపెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహనకల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. అమరవీరుల త్యాగాలను యువతకు తెలియజేయడం, ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల అవగాహన పెంపొందించడం,



విధినిర్వహణలో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లను వివరించడం వంటి అంశాలకు ఈకార్యక్రమాలు ప్రాధాన్యతనిస్తాయని పేర్కొన్నారు. సైకిల్ ర్యాలీ ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తిని ప్రజల్లోకితీసుకెళ్లడంతో పాటు, వారి సేవలను స్మరించుకునేలా అవగాహన కల్పించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరవీరులకునివాళులర్పించే సందేశాన్ని ప్రజలకు చాటిచె ప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సీఐ గణేష్, ఎస్ఐలు మహేందర్ రెడ్డి, ఖాదర్ పాషా,వెంకన్న, ప్రమోద్‌తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓదెలు అంత్యక్రియల్లో పీఏసీఎస్ చైర్మన్ ఇప్పమండయ్య



మల్హర్ (సింగిడి)::జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన ఏరువాక ఓదెలు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొం డయ్య ఆయన అంత్యక్రియల్లో పాల్గొని, పాడె మోసి తన మా నవత్వాన్ని చాటుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కు టుంబ సభ్యులు, బంధుమిత్రులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావాలపై కళాబృందాలచే అవగాహన



మహాదేవపూర్ (సింగిడి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎల్ నినో ప్రభావాలపై కళాబృందాలచే ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డి పి ఆర్ ఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఎల్ నినో వల్ల వాతావరణంలో సంభవించే మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లో అనిశ్చితి, కరువు పరిస్థితులు , నీటి పొదుపు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాటలు, మాటలు, కళారూపాలతో ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సెగ్గం శిరీష, గడ్డం నాగమణి, కాస స్వాతి, ఆత్మకూరు మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఓనపాకల కుమార్, చిలుముల మధుబాబు తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ మహిళా సమైక్య పనుల పరిశీలన



ఆర్మూర్,(సింగిడి): బాల్కొండ నియోజ కవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నూతన గ్రామ మహిళ సమైక్య భవనం పనులు చురుకుగా కొనసాగుతున్నా యని స్థానిక సర్పంచ్ పుప్పాల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానంద్ గౌడ్, సీ.సీ.లు,సంతోష్, మహేందర్, వివో ఏలు అన్నారు. గ్రామంలో కొనసాగుతున్న గ్రామ మహిళా సమైక్య భవనం పనులను స్థానిక ప్రజాప్ర తినిధులు,సీసీలు, వి ఓ ఏ లు, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి బుధవారం రోజున సందర్శించి గ్రామమైన సమైక్య భవన నిర్మాణం పనులను పరిశీలించారు. ఈసందర్భంగాగ్రామ మహిళసమైక్యభవన స్లాబ్ పనులు స్థానిక ప్రజాప్రతి నిధులు, పాలకవర్గ సభ్యులు, సీసీలు, వివో ఏలు, మహిళా సంఘు ల నాయకులు స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, కాంట్రాక్టర్ నాణ్యత తో కూడిన పనులు చేపట్టాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పాలకవర్గ సభ్యులు కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరోబార్ సుదర్శన్, తదితరులు, పాల్గొన్నారు.

సీతారామ మందిర నిర్మాణానికి రూ.1.05 లక్షల విరాళం



బిక్కనూర్, (సింగిడి): బిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలోని శ్రీ సీతారామ భద్ర క్షేత్రంలో మందిర నిర్మాణానికి సాందీపని విద్యాసంస్థల సీఈవో వైష్ణవి హరీష్మన్ రెడ్డి కుటుంబం తరఫున రూ.1,05,116 విరా ళంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బీఎంఎస్ రాష్ట్ర నా యకులు సందుగారి రవీందర్ రెడ్డి వారిని ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లా డుతూ, ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన హరీష్మన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులపై శ్రీ సీతారామచంద్ర స్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

11వ వార్డులో పారిశుధ్య పనులు



బిక్కనూర్, (సింగిడి):బిక్కనూర్ పట్టణంలోని 11వ వార్డులో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారీ పనులు చేపట్టారు. వార్డు సభ్యుడు సురేష్ గౌడ్ పనులను పర్యవేక్షిం చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశు ధ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సూచించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

– సర్పంచ్ మేకల రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



మల్హర్, (సింగిడి): మండలంలోని మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య తండ్రి మేకల అప్పయ్య, దేనవేన సత్యనారాయణ తమ్ముడు కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మృతుల కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,



అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్, సర్పంచులు బండి స్వామి, కొండ రాజమ్మ, గడ్డం క్రాంతి, కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, లింగన్నపేట శ్రీధర్, రూపేష్ రావు, ప్రకాష్ రావు, రెవెల్లి లింగయ్య, లింగన్నపేట మురళి, కలవల రవి సాగర్ రమేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘం భవనానికి స్లాబ్ పనులు పూర్తి



బిక్కనూర్,(సింగిడి): బిక్కనూర్ మండలం మోటా టిపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి బుధవారం నాడు స్లాబ్ పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధం భూమయ్య, ఉప సర్పంచ్ సూరెడ్డి రాజిరెడ్డి, మొటాటి భాస్కర్ రెడ్డి, వీఓ బోయినీ రవీందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

– మరిపెడలో పోలీసుల సైకిల్ ర్యాలీ.. అమర జవాన్‌కు ఘన నివాళి



డోర్నకల్/మరిపెడ (సింగిడి): దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాల ర్పించిన అమరవీరుల త్యాగాలు మరువ లేనివని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపె డలో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మరిపెడ కార్నర్ సెంటర్ నుంచి రాజీవ్ గాంధీ సెంటర్ వరకు ఈ సైకిల్ ర్యాలీ కొనసాగింది. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం అమరుడైన జవాన్‌కు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేసే సేవలు ఎనలేనివని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. అమరవీరుల స్ఫూర్తితో వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్, ఎస్ఐ గంద్రాతి సతీష్, ఎస్ఐ మైబూబీ, చిన్నగూడూరు ఎస్ఐ కుశకుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

పట్టభద్రుల ఓటరు నమోదును
సద్వినియోగం చేసుకోవాలి

అర్హులందరూ ఫారం-18 ద్వారా నమోదు చేసుకోవాలి.



నల్లబెల్లి, (సింగిడి):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్‌టీయూటీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ సూచించారు. నల్లబెల్లి మండలం లోని మేడపల్లి ఎంపీపీఎస్, జడ్పీ హెచ్ఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఫారం-18 అందజేసి ఆన్‌లైన్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు ఓటు ఒక ప్రధాన సాధనమని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకుని తమ హక్కును కాపాడుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కా రానికి సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఫిట్‌మెంట్, పెన్షన్, పదవీ విరమణ వయస్సు, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయుల ప్రసూతి సెలవులు తదితర సమస్యలు చర్చకు వచ్చాయని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. పీఆర్‌టీయూటీఎస్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. నమోదు,చేసుకోవాలనుకునే వారు తమ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల, పీఆర్‌టీ యూటీఎస్ అధ్యక్షుడు ఉడుత రాజేందర్, ప్రధాన కార్యదర్శి బానోత్ కృష్ణ, రాష్ట్ర బాధ్యులు కుమారస్వామి, కృష్ణమూర్తి, వాల్యా, కీర్య, సోమా, అనంతగిరి, నరసింహ, అనురాధ, సవిత తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

రైతులకు నష్టపరిహారం అందించాలి.. బీఆర్ఎస్ డిమాండ్



నల్లబెల్లి,(సింగిడి): వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి నష్టపోతున్న నల్లబెల్లి మండల రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ డిమాండ్ చేశారు. మండలాన్ని కరువు ప్రాంతంగా గుర్తించి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని కోరారు.మండలంలో వర్షాలు సరిగా కురవకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని, సాగునీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. కరువు మండలాల ఎంపికకు సంబంధించి వివిధ శాఖలు రూపొందించిన నివేదికలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని కోరారు. నల్లబెల్లిని కరువు మండలంగా ప్రకటించి అర్హులైన రైతులకు పరిహారం అందించేలా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లే శివాజీ, గందె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం చైర్మన్ పులి రమేష్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, కొనకటి వీరమల్లు, నన్నెసాహెబ్, నాగెల్లి శ్రీను, పాండవుల రాంబాబు, నాగెల్లి ప్రకాశం, ఉడుత వీరన్న, కనకం నవీన్, మాటూరి హరీష్, బాషబోయిన రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన గుండు చందన పూర్ణచందర్



వరంగల్, (సింగిడి):ఉచిత వైద్యఆరోగ్య శిబిరంలో ప్రజలందరూ విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకోవాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. బుధవారం రోజున రంగశాయిపేటలోని కురుమ సంఘం భవనంలో వరంగల్ నర్సంపేట రోడ్ లోని న్యూ వరంగల్ హాస్పిటల్ వారిచే కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించినారు.ఈసందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ రంగశాయిపేట ప్రాంతంలో ఉచిత ఆరోగ్యవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన న్యూ వరంగల్ హాస్పిటల్ వారికి మరియు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన కురుమ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ వైద్య శిబిరంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించు కుంటున్నారని అన్నారు. హాస్పటల్ సీ.ఈ.వో. విష్ణు మోహన్ రెడ్డి మాట్లాడుతూ న్యూ వరంగల్ హాస్పటల్లో ఆరోగ్యశ్రీతో పాటు అన్ని హెల్త్ కార్డుల ద్వారా వైద్య సదుపాయం కల్పిస్తామని అంతేకాకుండా ఈ రంగశాయిపేట నుండి వచ్చిన వారికి హాస్పిటల్ బిల్లులు, టెస్టులు, ఫార్మసీ లో ప్రత్యేక రాయితీ కల్పిస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు మండల సీతారాములు, ప్రధాన కార్యదర్శి జినుక రమేష్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ప్రశాంత్, ఆర్థో సర్జన్ డాక్టర్ అయిషా, జనరల్ మెడిసిన్ డాక్టర్ రాంబాబు, క్యాంప్ మేనేజర్ నాగరాజు, ఇన్చార్జి సోహెల్ లతోపాటు రామాలయం ధర్మకర్త విలాసాగరం శ్రీనివాస్, మేరవాడ శివాలయం ధర్మకర్త పాలకుర్తి సుమన్, జినుక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



నల్లబెల్లి, (సింగిడి):బాలల హక్కులు, చట్టాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదులు సూచించారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెంలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ హైస్కూల్‌లో నర్సంపేట మండల న్యాయ సేవల కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, వేధింపుల నివారణ, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా,తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్ మంలోన్యాయవాదులు డి. సాంబయ్య, టి. సునీత, ఎన్. రమేష్, ఎ. సుధీర్‌కుమార్ పాల్గొని బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, హక్కులు, బాధ్యతలను వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, సమస్యలు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రు లు,ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు, తెలియజే యాలని సూచించారు.పాఠశాల డైరెక్టర్ ఎం. కమలాకర్‌రావు మాట్లాడుతూ,విద్యతోపాటు చట్టాలపై అవగాహన, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలు కలిగి ఉండటం విద్యార్థులకు,అవసర మన్నారు. ఇలాంటి సదస్సులు విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.మరో డైరెక్టర్ జి. రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి చిన్నారికి భద్రతతో కూడిన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం. కమలాకర్‌రావు, పి. రామారావు, జి. రాజిరెడ్డి, ప్రిన్సిపల్ జి. రణధీర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన



బిక్కనూర్, (సింగిడి):బిక్కనూర్ పట్టణానికి చెందిన గంధం సురేష్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, శ్రీ సిద్ధరామేశ్వరాలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గంగల భూమయ్య, నీల అంజయ్య, ఉప్పరి సాయిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్టీసీ అధికారులు



ఆర్మూర్, (సింగిడి): నిజామాబాద్ నుంచి ఆర్మూర్, మాక్లూర్ రూట్లలో ప్రయాణించే కాలేజీ విద్యార్థుల బస్సు ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలంగాణ విద్యార్థి పరిషత్ నిజామాబాద్ టౌన్ ప్రెసిడెంట్ అఖిల్ అన్నారు. బుధవారం ఆర్టీసీ కార్యాలయ అధికారులకు టీజీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజే శారు. అనంతరం అఖిల్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, నిజామాబాద్ నుండి ఆర్మూర్ రూట్‌లో వెళ్లే కాలేజీల విద్యార్థులు నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుం టారని తెలిపారు. అయితే మాణిక్‌భండార్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడం వల్ల విద్యార్థులు గంటల తరబడి బస్టాండ్‌లోనే నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అధికారులు బస్సులను ఇక్కడ ఖచ్చితంగా ఆపేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా బోర్గాం(కె), మాణిక్‌భండార్, అమ్రాద్, ఒడ్డెడ్‌పల్లి ప్రాంతాల నుండి మాక్లూర్ ప్రభుత్వ ఇంటర్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు సరిపడా బస్సులు లేవని అఖిల్ పేర్కొన్నారు. బస్సుల కొరత కారణంగా వేరే ప్రత్యామ్నాయం లేక 18 సంవత్సరాల వయస్సు కూడా నిండని మైనర్ విద్యార్థులు లైసెన్స్ లేకుండానే బైక్‌లపై కాలేజీలకు వెళ్తున్నారని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు లేక విద్యార్థులు బస్టాపుల్లోనే ఉండిపోవాల్సి రావడం వారి చదువులపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు సుజిత్ ,హేమంత్, నైతిక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులకు పాత్రులుకండి



మహాదేవపూర్ (సింగిడి):శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులకు పాత్రులు కావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. వచ్చేనెల 1 న ఆదివారం కాటారం మండలం ధన్వాడలో స్వామీ జీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాపు, స్థానిక సర్పంచ్ హసీనాబాను మాట్లాడుతూ ధన్వాడలో జరిగే స్వామీజీ పర్యటనలు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చైత న్యాన్ని కొంపొందించడంతోపాటు మన సంస్కృతి సంప్రదా యాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు తెలిపారు. ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి ఆలయ అభివృద్ధికి ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. స్వామివారి కార్యక్రమాలలో పాల్గొనే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు, నాయకులు జవ్వాజి తిరుపతి, సుధాకర్, సంతోష్, నాగరాజు, జగదీష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెతో
వైద్య సేవలకు అంతరాయం

15 రోజులుగా నిరవధిక ఆందోళన..
గ్రామాల్లో టీకాల పంపిణీకి ఇబ్బందులు
ముల్కనూర్, వంగర పీహెచ్‌సీల పరిధిలో 14 మంది
ఉద్యోగులు సమ్మెలో..



భీమదేవరపల్లి (సింగిడి):నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల నిరవధిక సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనాలు చెల్లించడంతో పాటు ప్రభుత్వం నుంచి అందాల్సిన రాయితీలు, ఇతర ప్రయోజనాలపై భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నారు. మండలంలోని ముల్కనూర్, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న సుమారు 14 మంది ఉద్యోగులు ఆందోళనలో పాల్గొంటున్నారు.

గ్రామాల్లో నిలిచిన వైద్య సేవలు

సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించే ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది సమ్మెలో ఉండటంతో గ్రామాల్లో అందాల్సిన వైద్య సేవలకు ఆటంకం కలుగుతోంది. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సకాలంలో టీకాలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సాధారణంగా గ్రామాల్లో నిర్వహించే టీకాల కార్యక్రమాలకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు దూర ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో చిన్నారులకు టీకాలు వేయించేందుకు తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు.

స్పెషల్ డ్రైవ్‌తో టీకాల పంపిణీ

సమ్మె ప్రభావం టీకాల కార్యక్రమంపై పడకుండా వైద్యాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ మునీబ్ మాట్లాడుతూ.. సాధారణంగా వారానికి రెండు రోజులు నిర్వహించే టీకాల కార్యక్రమాన్ని స్పెషల్ డ్రైవ్ ద్వారా వారమంతా ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. టీకాల కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ రహమాన్ సైతం ప్రజలు స్పెషల్ డ్రైవ్‌ను వినియోగించుకుని చిన్నారులకు అవసరమైన టీకాలు వేయించాలని సూచించారు.

గ్రామీణులకు తప్పని ఇబ్బందులు

ఒకవైపు ఉద్యోగుల సమ్మె కొనసాగుతుండగా, మరోవైపు ఆరోగ్య ఉప కేంద్రాల్లో అందాల్సిన వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు సక్రమంగా అందడం లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందాల్సిన సేవల్లో అంతరాయం కలగడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు యథావిధిగా కొనసాగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై విద్యార్థులకు అవగాహన



మెట్‌పల్లి (సింగిడి):జగిత్యాల జిల్లా మెట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. నారా యణ, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీమతి శారద, వెంకటగిరి ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాడైపోయిన మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, బ్యాటరీలు, కంప్యూటర్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, నిబంధనల ప్రకారం పారవేయాలని విద్యార్థులకు వివరించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నలుపురంగు చెత్త డబ్బాలో వేయాలనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ-వేస్ట్‌ను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల పర్యావరణానికి, నేల, నీరు, ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఇళ్లలో ఉత్పత్తయ్యే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కూడా సరైన విధానంలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఏక్తా దివస్ పరేడ్‌కు ప్రత్యేక ఆహ్వానితురాలిగా సిరం సుష్మా రెడ్డి:
ఐదు రోజులపాటు గుజరాత్‌లో కార్యక్రమం
ఎంపిక చేసిన జిల్లా పోలీస్ శాఖ



నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):
అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం, జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఏక్తా దివస్ పరేడ్ కు ప్రత్యేక ఆహ్వానితురాలిగా దేగాం సర్పంచ్ సిరం సుష్మారెడ్డి వెళ్ళనున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆమె ఏక్తా దివస్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. జిల్లా నుంచి వివిధ విభాగాల నుంచి పదిమం దికి ప్రత్యేక ఆహ్వానితులిగా ఎంపిక చేశారు. తనకు ఫరేడ్ కు ఎంపిక చేసినందుకు జిల్లా ఎస్పీకి సర్పంచ్ సిరం సుష్మా రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. గుజరాత్ లో ప్రతి సంవత్సరం ఏక్తా నగర్ కెపాడియా లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమా నికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. పలు రాష్ట్రాల నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్లడం, వేలాదిమంది ఫరేడ్ కార్యక్రమంలో పాల్గొంటారు.

హిందీ అభ్యసనానికి 'సులేఖ్ వ వాచనమాలా' పుస్తకం
– హిందీ ఉపాధ్యాయుడు ఎ. రాజేంద్ర ప్రసాద్ రచన ఆవిష్కరణ



మెట్‌పల్లి (సింగిడి): విద్యార్థుల్లో హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, చదవడం, రాయడం, చక్కని చేతిరాత అలవాట్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రూపొందించిన 'సులేఖ్ వ వాచనమాలా' (చక్కని చేతిరాత మరియు పఠనమాల) పుస్తకాన్ని బుధవారం మెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో ఆవిష్కరించారు. ఈ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎ. రాజేంద్ర ప్రసాద్ స్వీయ రచనగా రూపొందించిన ఈ పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. నారాయణఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె. నారాయణ మాట్లాడుతూ.. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు హిందీ భాషను సులభంగా, సరళంగా నేర్చుకునేందుకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. హిందీ వర్ణమాల, సరళ పదాలు, ద్విత్వాక్షరాలు, చదవడం, రాయడం, చూచి రాయడం వంటి అంశాలతో పాటు చక్కని చేతిరాతను అభివృద్ధి చేసుకునేందుకు వీలుగా రచయిత తన అనుభవంతో పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల అభ్యసన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ పుస్తకం హిందీ భాషపై పట్టు సాధించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం పుస్తక రచయిత ఎ. రాజేంద్ర ప్రసాద్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పుస్తక రూపకల్పనకు ఆయన చేసిన కృషిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను రూపొందించి, భాషా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు చేసిన ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ఎ. రాజేంద్ర ప్రసాద్,ప్రధానోపాధ్యాయుడు కె. నారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు జి. వెంకటగిరి, జి. సురేష్, ఎం. గణేష్, ఎం. రవీందర్, ఎ. మంజుల, బి. భూమ తదితర ఉపాధ్యాయులు,విద్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బూట్ల పంపిణీ



బిక్కనూర్,(సింగిడి):బిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి సాయగౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి



గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన.

నల్లబెల్లి, (సింగిడి)::నల్లబెల్లి మండలంలోని ముదుచెక్కలపల్లి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని వరంగల్, హనుమకొండ జిల్లాల గిరిజన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ఇన్‌చార్జి పోరిక గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. ముదుచెక్కలపల్లిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరిక పోమా నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, పట్టభద్రులు తమ హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. నిర్దిష్ట గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికల్లో భాగ స్వాములు కావాలని కోరారు. అర్హులైన గ్రాడ్యుయేట్లకు ఓటరు నమోదు ప్రాధాన్యంపై అవగాహన కల్పించడమే ఈ ప్రచార కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. రామ య్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంకు పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి
రుణాల పునరుద్ధరణతో వడ్డీ రాయితీ ప్రయోజనాలు.



బ్యాంకింగ్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించాలి.

నల్లబెల్లి, (సింగిడి):నల్లబెల్లి మండలంలోని కొండయిలపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అందుబాటులో ఉన్న పంట రుణాలు, పొదుపు పథకాలు, బీమా సదుపాయాలు, పెన్షన్ పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవల,గురించి, వివరించారు.బ్యాంకు క్షేత్ర అధికారి కిరణ్ నాయక్ మాట్లాడుతూ పంట రుణాలు పొందిన రైతులు నిర్దిష్ట గడువులోగా రుణాలను,పునరుద్ధరించుకోవాలని సూచించారు. అర్హత నిబంధనల ప్రకారం వడ్డీ రాయితీ ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. గడువులోగా రుణాలను పునరుద్ధరించుకోకపోతే రాయితీ కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని టీజీబీ సహ(స స్థిర నిక్షేప పథకం ద్వారా ఏడున్నర శాతం వరకు వడ్డీ పొందవచ్చని, వృద్ధులకు అదనపు వడ్డీ ప్రయోజనం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనతో పాటు ఇతర బీమా పథకాల గురించి అవగాహన కల్పించారు. ప్రమాద బీమా పరిహారం పొందేందుకు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు.అటల్ పెన్షన్ యోజనలో 18 నుంచి 40 ఏళ్ల మధ్య, వయస్సున్నవారు చేరవచ్చని, 60 ఏళ్లు నిండిన తర్వాత నిబంధనల ప్రకారం నెలకు రూ. 1,000 నుంచి రూ. 5,000 వరకు పింఛను పొందవచ్చని తెలిపారు. మహిళా సంఘాలు రుణాలను సకాలంలో చెల్లిస్తే అర్హతను బట్టి రూ. 20 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. ముద్ర రుణాలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రుణాలు, వ్యవసాయ భూమిపై తనఖా రుణాల వివరాలను తెలియజేశారు.

పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి
అవకాశవాదులకు కాదు.. పట్టభద్రుల సమస్యలపై పోరాడే వారికే మద్దతివ్వాలి
బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



దుగ్గొండి, (సింగిడి):పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే నాయకులకు పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటుతో మద్దతు ఇవ్వాలని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టభద్రు ల ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత అని, అర్హులైన పట్టభద్రులం దరూ వెంటనే తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. నర్సంపేట పట్టణ ఎమ్మెల్సీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ బంక్ (వజపల్లి లక్ష్మయ్య బంక్) వద్ద ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రులారా మీ ఓటు విలువను గుర్తించండి. అవకాశవాదులకు కాకుండా పట్టభద్రుల సమస్యలపై పోరాడే వారికి, విద్యావంతుల హక్కుల కోసం నిలబడే వారికి మీ మద్దతు ఇవ్వండి. మీ అమూల్యమైన ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమైనది. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి అని అన్నారు. ఓటరు నమోదుపై అవగాహన లేకపోవడం లేదా ఇతర ఇబ్బందుల కారణంగా ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోవద్దని పేర్కొన్నారు. నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఎదురైతే బీజేపీ ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సంప్రదించాలని, పార్టీ కార్యకర్తలు నమోదు ప్రక్రియలో సహకారం అందిస్తారని తెలిపారు. పట్టభద్రులందరూ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకుని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని డా. రాణా ప్రతాప్ రెడ్డి కోరారు.

భూగర్భ జలాలు తక్కువ ఉన్నందున ఆరుతడి పంటలు వేయాలి
వ్యవసాయ అధికారి చంద్ర దీపక్



మల్యాల, (సింగిడి):
యాసంగి లో భూగర్భ జలాలు తక్కువ ఉన్నం దున రైతులు ఆరుతడి పంట లు వేయాలని మండల వ్యవ సాయ అధికారి చంద్ర దీపకు రైతులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కేతు బచావో అభియాన్ అనే కార్యక్రమం బుధవారం మండలంలోని మద్దుట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు పంట అవశేషాలను పశుగ్రాసంగా లేదా నేలలో కలియ దున్ని నెలసారం పెంచాలని భూగర్భ జలాలు తక్కువ ఉన్నందున ఆరుతడి పంటలు మొక్కజొన్న, పెసర, మినుములు, వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, లాంటి పంటలు వేయాలని రైతులకు సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా తక్కువ నీటితో తక్కువ కాలంలో కూరగాయలు పూల తోటలు, మామిడి, ఆయిల్ ఫామ్, తోటలకు ఎండాకాలంలో డ్రిప్పు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంకుర్తి తిరుపతి, ఏవో శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజు, రైతులు కట్ట రవీందర్, చాప మహేష్, పెంచాలా తిరుపతి, కట్ట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో మాక్ పార్లమెంట్



– పార్లమెంటరీ విధానాలు, రాజ్యాంగ విలువలపై విద్యార్థులకు అవగాహన
– పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పూర్ణచందర్



మల్హర్ (సింగిడి):పీఎంశ్రీ ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో ఈరోజు మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పార్లమెంటు సమావేశాలు నిర్వహించే విధానాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. పార్లమెంటులో సభ్యుల పాత్రలు, సమావేశాల నిర్వహణ తీరు తదితర అంశాలను విద్యార్థులు వివిధ పాత్రలు పోషిస్తూ ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్లమెంటరీ విధానాలు, సభా నియమాలు, భారత రాజ్యాంగ విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీహెచ్ పూర్ణచంద్రరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అల్పాహారంతో విద్యార్థుల హాజరు శాతం పెరుగుదల
ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా సౌకర్యాలు.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
హుస్నాబాద్ మండల విద్యాధికారి మనీలా



హుస్నాబాద్ (సింగిడి):ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతోందని హుస్నాబాద్ మండల విద్యాధికారి మనీలా పేర్కొన్నారు. పాఠశాలల్లో ఉదయం అల్పాహారం అందించడం వల్ల విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతంలో పెరుగుదల కనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, చదువుపై ఆసక్తి పెంపొందించడం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనిల్ రావిపూడి చేతుల మీదుగా
'డెస్టినీ' లవ్ సాంగ్ విడుదల.. ఆకట్టుకుంటోన్న పోస్టర్!



కె. రాఘవేంద్రరెడ్డి సమర్పణలో కుర్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దినేష్ కుర్ర నిర్మిస్తున్న లేటెస్ట్ లవ్ స్టోరీ 'డెస్టినీ'. జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, శ్రీ సత్య, ఆమని, రవి ప్రకాష్, కిరీటి, శివ కోట్ల తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి చెందు ముద్దు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి 'ఇద్దరి గుండెలపైన' అంటూ సాగే యూత్‌ఫుల్ లవ్ సాంగ్‌ను సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాటతో పాటు సినిమా కాన్సెప్ట్ కూడా బాగుందని ప్రశంసించిన ఆయన, తనకు ఇమ్మాన్యుయేల్ ఎంతో సన్నిహితుడని చెబుతూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. మారుతి రాజా స్వరపరిచిన ఈ పాటకు శ్రీరామ్ తపస్వి సాహిత్యం అందించగా, సాయి చరణ్ భాస్కరుణి, అభిజ్ఞ తనికెళ్ల ఆలపించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి నందినీ రెడ్డి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన లభించగా, తాజా పాటతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. త్వరలోనే 'డెస్టినీ'కి సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు చిత్రబృందం



నాగబాబు చేతుల మీదుగా
'మైలురాయి'

హన్సిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం. 1గా శ్రీ హన్సిక పెద్దిరెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'మైలురాయి'. తవిటిరాజు తలచింతల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ డైరెక్టర్ రఘువర్ధన్ కోట్ల దర్శకత్వం వహిస్తున్నారు. యువ నటీనటులు జగన్ యోగిరాజు, నవ్య చిట్నాల హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. వీరితో పాటు సీనియర్ నటుడు దేవీ ప్రసాద్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ చిత్ర టైటిల్ లాంచ్ పోస్టర్‌ను సీనియర్ నటుడు, నిర్మాత, ఏపీ శాసనమండలి సభ్యుడు, ఏపీ గ్రీన్ ఛైర్మన్ శ్రీ నాగబాబు విడుదల చేశారు. నాగబాబు మాట్లాడుతూ.. 'ఈ సినిమా టైటిల్ 'మైలురాయి' చాలా ఆసక్తికరంగా ఉంది. నిర్మాత హన్సిక మంచి సినిమాతో తన కెరీర్‌ను ప్రారంభించారు. ఔత్సాహిక దర్శకుడు, యువ హీరోతో ఈ చిత్రాన్ని రూపొందించడం అభినందనీయం. ఫిల్మ్ మేకింగ్‌లో మహిళలకు ఉండే బాధ్యత, క్రమశిక్షణ ఎంతో గొప్పవి. ఇప్పటికే అశ్వనీదత్ గారి కుమార్తెలు స్వప్న దత్, ప్రియాంక దత్, నా కుమార్తె నిహారిక, సుప్రియ యార్లగడ్డ వంటి వారు చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. హన్సిక కూడా వారి బాటలోనే పయనిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. ఈ చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు' అని తెలిపారు

అలాంటి వాడే నాకు కావాలి..
ఫైనల్లీ పెళ్లిపై ఓపెన్ అయిన సాయి పల్లవి!



రావణుడు పూర్తిగా చెడ్డవాడు కాదంటూ ప్రజెంట్ వివాదంలో చిక్కుకుంది నేచురల్ బ్యూటీ సాయి పల్లవి. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు నితేష్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. ఇందులో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావడణుడిగా నటిస్తున్నారు. ఈ క్రమంలోనే లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 'రామాయణ' సినిమా ప్రీమియర్ సందర్భంగా.. సీతగా నటించిన సాయిపల్లవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. భారతీయ సంస్కృతి, ఇతిహాసాలపై ఆసక్తి ఉన్నవారికి తమ సినిమా మంచి పరిచయంగా నిలుస్తుందని సాయిపల్లవి అన్నారు.

'రామాయణం'ను విశ్వసించే వారు ఆ కథ నుంచి తమను తాము పరిశీలించుకోవడం నేర్చుకోవాలని, మనలోని మంచి, చెడులను గుర్తించి కాలక్రమంలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే 'రావణుడు పూర్తిగా చెడ్డవాడు కాదు. మనలోని రావణుడిని గుర్తించి, మనల్ని మనం మార్చుకోవడం ముఖ్యం' అని వ్యాఖ్యానించారు. ఆమె మాటలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. రావణుడి గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని కొందరు అభిప్రాయపడుతుంటే.. మరికొందరు మాత్రం ఆమె ఉద్దేశం రావణుడిని సమర్థించడం కాదని, మనలోని చెడు లక్షణాలను గుర్తించి సరిదిద్దుకోవాలనే సందేశమని అంటున్నారు. ఏదేమైనా సీత పాత్రలో నటిస్తున్న సాయి పల్లవి ఇలా మాట్లాడం కరెక్ట్ కాదంటూ నెట్టింట ట్రోల్స్ వస్తున్నాయి.

ఇక ఇదే ఈవెంట్‌లో తన పెళ్లిపై స్పందించిన సాయి పల్లవి.. 'నాకు కాబోయే భర్తకు మంచి మనసు ఉండాలి.. తన తప్పులను తానే గుర్తించి, వాటిని సరిదిద్దుకోగలగాలి. అతను స్వార్థపరుడిగా ఉండకూడదు, అలాగే తన తప్పులకు ఇతరులను నిందించకూడదు'అంటూ చెప్పుకొచ్చింది.

ఏంట్రా ఇదీ.. ఒక్క ఫొటో పోజ్‌కి రూ.25 లక్షలా?

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్, ప్రముఖ సోషల్ మీడియా స్టార్ ఓర్హాన్ అవత్రమణి (ఓర్రీ)కి సంబంధించిన ఒక ఫొటో నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ వైరల్ పోజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారడమే కాకుండా, దీని చుట్టూ రకరకాల ఆసక్తికరమైన రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి. సాధారణంగా ఓర్రీ ఎవరితో ఫొటో దిగినా, ఆయన ప్రత్యేకమైన పోజులు సోషల్ మీడియాలో వైరల్ కావడం కామన్. అయితే, తాజా ఫొటోలో భూమి పెడ్నేకర్ ఆయన ఇచ్చిన పోజ్ నెటిజన్లను విపరీతంగా ఆకర్షించింది. ఈ ట్రెండింగ్ పోజ్ వెనుక రూ. 25 లక్షల 'గుడ్ లక్' వాదన ఒకటి సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. అయితే ఈ రూమర్ కేవలం సరదాగా పుట్టిందా లేక ఎవరిదైనా ఊహాగానమా అనే దానిపై స్పష్టత లేదు. ఈ విచిత్రమైన పుకార్లపై ఇప్పటివరకు నటి భూమి పెడ్నేకర్ గానీ, ఓర్రీ గానీ ఎలాంటి అధికారిక స్పందన లేదా క్లారిటీ ఇవ్వలేదు. ఏదేమైనప్పటికీ, సెలబ్రిటీల ట్రెండ్స్, వైరల్ కంటెంట్‌కు ఈ ఉదంతం మరో ఉదాహరణగా నిలిచింది. గుడ్‌లక్ ఫొటో అంటే.. ఓర్రీ ఎవరితోనైనా ఒక ప్రత్యేకమైన పోజులో ఫొటో దిగితే, ఆ ఫొటో వారికి ఎంతో అదృష్టాన్ని తెచ్చిపెడుతుందని, వారి కెరీర్‌కు లేదా ప్రాజెక్ట్‌లకు కలిసివస్తుందని ప్రచారంలో ఉంది.



సినిమా సింగిడి
Cinma Singidi
శనివారం
31-10-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737